నవతెలంగాణ
మహబూబ్‌నగర్
గురువారం 27 జూలై 2023
1





వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి : అనిరుద్ రెడ్డి

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని చొక్కంపేట గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ లో పంపిణీ విషయంలో 30 వేలు లంచం తీసుకున్నట్టు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడడం చాలా అసహ్యంగా విడ్డూరంగా ఉందని వాస్తవాలు ఏంటో తెలుసుకొని మాట్లాడాలని నిజనిజాలు తెలుసుకోకుండానే అబద్దాలు మాట్లాడడం సరైనది కాదని బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి హెచ్చరించారు. నైతిక విలువలను మార్చుకోని సమాజం పట్ల బాధ్యత రహితంగా ఉండాలన్నారు ఒకరిపై నిందలు వేయడం అంత మంచిది కాదని బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి హెచ్చరించారు. ఇలాంటివి పునరావృతం అయితే సహించేది లేదన్నారు. సాయం చేయడమే తప్పు లంచం తీసుకునే నైజం లేదన్నారు. పేద ప్రజల కోసం లక్షల కొద్ది ఖర్చు చేసే నేను 30 వేలకు ఆశపడతానా మాట్లాడడానికైనా సిగ్గు ఉండాలన్నారు. తాను 30 వేలులంచం తీసుకున్నట్టు అనిరుద్ రెడ్డి నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు. ఒకవేళ నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీస్కుంటారా అని సవాల్ విసిరారు .

వీడని ముసురు..

- నిలిచిన వ్యవసాయ పనులు
- పది రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు
- ప్రబలుతున్న అంటు వ్యాధులు
- ఆందోళనలు జిల్లా ప్రజలు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను ముసురు వర్షం వెంటాడుతోంది. వారం రోజులుగా మోస్తారు వర్షాలతో వ్యవసాయ పనులు నిలిచిపోయాయి. శనివారం నుంచి నుంచి బుధవారం వరకూ జల్లులతో కూడిన, ఒక మోస్తరుగా వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం నుంచి అత్యధిక వర్షపాతం నమోదు అవుతుంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వివిధ ప్రాంతాల్లో మూడ్రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. నాన్పుడు వర్షాలతో పలు కాలనీల్లో రహదారులు బురదమయంగా మారాయి. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు పొలాలను తలపిస్తుండగా మరికొన్ని ప్రాంతాల్లో పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. అస్తవ్యస్త రోడ్ల వల్ల పట్టణ ప్రజలు బిజినపల్లి మండల కేంద్రంలో ప్రజలు నాట్లు వేసి తమ నిరసన తెలిపారు.

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ లో కుండపోతగా వర్షం కురవడంతో పలు ప్రాంతాల్లో రోడ్లపై వర్షం నీరుపారింది. కాలనీల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా







నూతన ప్రాంతాలు జలమయం అవుతున్నాయి .పలు మండలాల్లో అధికంగా వర్షాలు కురుస్తుండటంతో 10 రోజుల క్రితం నాటిన మిరప పత్తి పంటలు నీరు చిచ్చు లేసిపోతున్నాయి. కాల్వలు సరిగా లేక కాల్వల్లో పారాల్సిన నీరు పొలాల్లోకి చేరుతుండడంతో పైర్లు ఎక్కువ రోజులు నీటిలో నాని నష్టం కలుగుతుందని రైతులు వాపో తున్నారు. నల్ల భూములైన తెలకపల్లి బిజినపల్లి తాడూరు తదితర మండల పరిధిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గద్వాల నారాయణపేట జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఆదివారం నుంచి బుధవారం సాయంకాలం దాకా ఉదయం వరకు ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి.నాగర్ కర్నూల్‌లో 15 మిల్లీమీటర్లు నారాయణపేటలో 11 మిల్లీమీటర్లు గద్వాలలో 17 . 5 మిల్లీమీటర్లు వనపర్తి లో 16 మిల్లీమీటర్లు మహబూబ్నగర్లో 15 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి మరో మూడు రోజులు పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేసింది.

వర్షాలు ఎక్కువ రోజులు కొనసాగితే మెట్ట ప్రాంతంలో పొలాల్లో నిలిచిన నీరు బయటకు పోయే వరకు పైర్లు వేయడానికి వీలు కాదని, అందువల్ల సేద్యం మరికొంతకాలం వేచి ఉండాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు. ముసురు వాతావరణం వల్ల ఇప్పటివరకు సాగు చేసిన పత్తిపై తెగుళ్ల ప్రభావం వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.

వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నట్టు కన్పిస్తున్నా నాగర్ కర్నూలు జిల్లాలో మాత్రం ఇప్పటివరకు ఆశాజనకమైన వర్షం కురవలేదు. జూన్‌నెలలో చాలీ చాలకుండా వర్షంకురవగా జులైలో కూడా ఇప్పటి వరకు అదేపరిస్థితి నెలకొన్నది. బాలనగర్, జడ్చర్ల పరిధిలో కురిసిన భారీ వర్షాలకు దుందుభి నదికి వరద వచ్చింది. ఆదివారం ఇద్దరు బాలికలు వాగు దాటుతుండగా నీటిలో మునిగి చనిపోయారు. ఉమ్మడి జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వ్యవసాయ పనులన్నీ నిలిచిపోయాయి. కలుపుతీత పత్తి విత్తనాలు నాటడం వంటి పనులు జరగడం లేదు. మరో రెండు రోజులైనా ముసురు వీడే అవకాశాలు లేవని వాతావరణ శాఖ హెచ్చరిస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ముసురుకు అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో ఉండడం వల్ల చెత్తను తొలగించడం లేదు. ముసురు వర్షాలకు చెత్త కుళ్లి అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



మత్తు పదార్థాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి

- జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్

నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లాలో మత్తు పదార్థాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. బుధవారం ఆయన తన చాంబర్లో నిర్వహించిన మత్తు పదార్థాల నివారణ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో మాట్లాడుతూ గాంజా ఇతర మత్తు పదార్థాల వల్ల యువత పాడైపోవడమే కాకుండా కుటుంబాలు సైతం ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో గాంజా ,మత్తు పదార్థాల రవాణా,సరఫరా, వంటివి నూటికి నూరు శాతం అరికట్టాలని తెలిపారు. ఇందుకుగాను అన్ని శాఖల సమన్వయంతో గాంజాతో పాటు, ఇతర మతపదార్థాలను అరికట్టాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకించి అన్ని శాఖలు మత్తుపదార్థాల నివారణ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. జిల్లా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లాలో ఇప్పటివరకు పెద్ద ఎత్తున గాంజా నిల్వ ఉంచటం, రవాణా చేయటం, అమ్మటం వంటి కేసులు తమ దృష్టికి రాలేదని అయితే ఇటీవల రైల్వే స్టేషన్ తదితరచోట్ల చిన్న చిన్న పాకెట్లలో గాంజా వంటివి అమ్ముతున్నట్లు తమ దృష్టికి రాగానే సంబంధిత వ్యక్తులను గుర్తించి పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. గాంజా ఇతర మత్తుపదార్థాల నివారణకు సంబంధిత శాఖల సమన్వయంతో కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.గాంజా ఏ రూపంలో ఉన్న ఉక్కుపాదంతో అణిచివేయాలని ఆయన అన్నారు. ఏఎస్పి రాములు, ఎక్సైజ్ సూపరింటిండెంట్ సైదులు, డి ఎఫ్ ఓ సత్యనారాయణ ,డీఎస్పి మహేష్ ,ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

'స్కూల్ స్వీపర్ల పరిష్కరించాలి'



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 31 వ రోజుకు చేరినాయని సంఘం గౌరవ అధ్యక్షులు విజయకుమార్ అన్నారు. బుధవారం టీటీడీ కళ్యాణ మండపం ముందు జరిగిన దీక్షలో ఆయన మాట్లాడుతూ రిలే నిరాహార దీక్షలు పట్టించుకోని ప్రభుత్వం స్కూల్ స్వీపర్లకు కనీస వేతనం 27,000 ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలన్నారు. మరణించిన స్థానంలో వారి వారసులకు నియమ పత్రాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. స్కూల్ స్వీపర్లు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల స్వీపర్లు నిరాహార దీక్షలు చేస్తుంటే పట్టించుకోని ప్రభుత్వమని విమర్శించారు. వారికి నెలకు 1623, మరికొందరికి 4000 రూపాయలు అంత తక్కువ వేతనాలతో తెలంగాణ రాష్ట్రంలో ఎవ్వరు కూడా ఇంత తక్కువ జీతం లేదని వారు విమర్శించారు. వారికి నెలకు 27 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పుడైనా వారిపై దయవుంచి కనీస వేతనం అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షులు ఎస్ చంద్రాయుడు భూత్పూర్ మండల అధ్యక్షులు వెంకటయ్య, ఆంజనేయులు గౌడ్, రామస్వామి, మండలం రాములమ్మ రత్నమ్మ సాధన బేగం రాములు రాములమ్మ భీమయ్య శ్రీనివాసులు రాములు జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ముందు ధర్నా

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గ్రామ పంచాయిత కార్మికుల జీతాలు పెంచాలని గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 21 రోజులు పూర్తయిందని, రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు పెంచడంలో పర్మనెంట్ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ పిలుపులో భాగంగా కలెక్టరేట్ల ముందు జరుగు ధర్నాను విజయవంతం చేయాలని గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ నల్లవెల్లి కురుమూర్తి, జేఏసీ కార్యదర్శి సాంబశివుడు, జేఏసీ జిల్లా నాయకులు ఎం రామ్మోహన్ కోరారు. రాష్ట్రంలో 12 వేల 757 గ్రామపంచాయతీలో 55,000 మంది గ్రామపంచాయతీ సిబ్బంది అతి తక్కువ వేతనాలతో జీవితం గడుపుతున్నారని ,ఇచ్చే జీతాల్లోనూ ఒకరి జీతం ఇద్దరికీ ముగ్గురుకి పంచుతున్న ఘటనలు ఉన్నాయని , పిఆర్‌సిఓ 60 ప్రకారంగా శానిటేషన్ సిబ్బందికి 15600 స్కిల్ వర్కర్స్ కు 19,500 మున్సిపాలిటీలో అమలైతున్నట్లుగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా సమ్మె చేస్తున్న కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తుందన్నారు. తక్షణమే ప్రభుత్వం పర్మినెంట్ చేసి ,జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వేలాది మందితో ధర్నా చేస్తున్నట్లు వారు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

కొనసాగుతున్న జీపీ సమ్మె

నవతెలంగాణ- బాలానగర్



పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత 21 రోజులో నుంచి నిరాహార దీక్ష చేపట్టినప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో జీపీ కార్మికులు బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీతో వెళ్లి ఉప తహల్దార్ కాశిరెడ్డి దేవేందంకు వినతి పత్రాన్ని అందజేశారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని తిర్మలపూర్ గ్రామనికి చెందిన మొండి చంద్రమ్మ(60) సంవత్సరాలుఅనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి మొండి చంద్రమ్మ మృతికి సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదు రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, అభిమన్యు యువసేన నాయకులు యెన్నం కుమార్, రిపోర్టర్ కృష్ణ, మాలగల చంద్రయ్య, కావాలి రాజు, గుర్రంకడి యాదగిరి, విక్టరీ వెంకటేష్, నర్సిములు, విష్ణు, శరత్ గౌడ్, రవి పార్టీ నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని తిర్మలపూర్ గ్రామనికి చెందిన ఉరడీ బుచ్చయ్య(65) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదు రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేనమండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, అభిమన్యు యువసేన నాయకులు యెన్నం కుమార్, మాలగల చంద్రయ్య, కావాలి రాజు, గుర్రంకడి యాదగిరి, విక్టరీ వెంకటేష్, నర్సిములు, విష్ణు, శరత్ గౌడ్, యాదయ్య, కృష్ణయ్య లింగం, ప్రవీణ్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీ నాయకులు,యువసేన సభ్యులు నిరసనలు

నవతెలంగాణ -రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో అనిరుద్ రెడ్డి పై నిప్పులు చెరిగిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమన్యు యువసేన కార్యకర్తలు నిన్న రాజాపూర్ మండల కేంద్రంలో చొక్కంపేట్ గ్రామానికి చెందిన డబుల్ బెడ్ రూంల ఇడ్లు పంపిణీ విషయంలో 30 వేల రూపాయలు తీసుకుంటున్నారని ఆరోపణలు చేశారు. అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ తీవ్ర పదజాలంతో మండిపడ్డ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మా నాయకుడు నిత్యము ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తీర్చడానికి ఎన్నో రూపాల్లో తన సొంత డబ్బులను వెచ్చిందన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వికలాంగులకు త్రిచక్ర వాహనాలు, అనారోగ్య బాధితులకు ఆర్థిక సహాయం చేస్తూ ప్రజల మన్ననలు పొందిన మా నాయకుని ఎదుగుదలను ఓర్వలేక నువ్వు చేస్తున్న చౌక బార్ అనుచిత వ్యాఖ్యలను 24 గంటల్లో ఉపసంహరించుకొని క్షమాపణ కోరాలని అన్నారు. లేనిపక్షంలో నియోజకవర్గంలో ఎక్కడ ని యాత్ర సాగనీయకుండా అభిమన్యూ యువసేన సభ్యుల ద్వారా అడ్డంకులు ఎదుర్కొంటావన్నారు.ఈ ప్రెస్ మీట్ లో వివిధ గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమన్యు యువసేన నాయకులు పాల్గొన్నారు.



రహదారి ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



రహదారి ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ఇందుకుగాను తక్షణ చర్యలతో పాటు, శాశ్వత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ అధికారులను ఆదేశించారు. బుధ వారం తన చాంబర్లో నిర్వహించిన రహదారి భద్రత జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్ అండ్ బి ,పంచాయతీరాజ్ రహదారులతో పోలిస్తే జాతీయ రహదారులపై ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ,జిల్లాలో ని అన్ని రహదారులపై ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్న 25 హాట్ స్పాట్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని ,ఈ కేంద్రాలలో ప్రమాదాలను అరికట్టేందుకుగాను అవసరమైన సైన్ బోర్డులు, రేడియం స్టిక్కర్లు వంటివి ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జాతీయ రహదారుల సంస్థ 44 వ జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రహదారుల పై ప్రమాదాలకు గురైన వారికి తక్షణ వైద్య చికిత్సలు అందించే నిమిత్తం జాతీయ రహదారిపై గుర్తించిన కేంద్రాలలో "ట్రామా" కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు తక్షణమే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణను ఆదేశించారు. జాతీయ రహదారిపై ఎక్కడైనా ప్రమాదాలు సంభవించినప్పుడు పోలీసు అధికారులతో పాటు, జాతీయ రహదారుల సంస్థ ప్రతినిధులు సైతం ఉండాలని ఆదేశించారు. ప్రమాదాల నివారణలో భాగంగా రహదారులపై రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారులు ఎన్ఫోర్స్ మెంట్ కార్యక్రమాలను చేపట్టాలని, పోలీస్, రహదారుల అధికారుల సహకారంతో వీటిని నిర్వహించాలని ఆర్డీవో నరేష్ ను ఆదేశించారు. జాతీయ రహదారికి కలిసే పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి సర్వీస్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల ఎక్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారులు స్వామి,నరేందర్‌రెడ్డిని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కే. నరసింహ, ఏఎస్పి రాములు, డిఎస్పీ మహేష్, ఎక్సైజ్ సూపరిండెంట్ సైదులు ,జిల్లా అటవీశాఖ అధికారి సత్యనారాయణ, పంచాయతీ రాజ్ ఈ ఈ నరేందర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ స్వామి,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్లు, ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి తదితరులు హాజరయ్యారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసమే జీపు యాత్ర

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎల్ మూర్తి
- నవాబ్‌పేటలో ప్రారంభం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జీపు యాత్ర చేపట్టినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ . ఎల్. మూర్తి తెలిపారు. బుధవారం నవాబ్‌పేట మండల కస్తూర్బా గాంధీ పాఠశాలలో జెండా ఊపి ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాత్ర ఈ నెల 30వ తేదీ వరకు జిల్లా కేంద్రంలో ఉన్న 17 మండల కేంద్రాల లో ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, సంక్షేమమే తమ ధ్యేయంగా చెప్పిన ఈ ప్రభుత్వం, అధికారం చేపట్టి నేటికి 9 సంవత్సరాలు పూర్తి అవుతున్న ఎక్కడ అమలు కాలేదన్నారు.జిల్లాలో అధికారులు ఉన్న సంక్షేమ హాస్టల్స్ విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేసిన పరిస్థితి లేదన్నారు. రోజురోజుకు నిత్యావసర ధరలు మాత్రం. ఆకాశాన్నంటుతున్నాయి. కానీ పేద విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం లేదని ఆరోపించారు. నేడు జిల్లాలో ఉన్న హాస్టల్స్ సమస్యలు నిలమాలుగా మారాయన్నారు.ప్రభుత్వ విద్యా సంస్థలో మరింత దారుణంగా తయారు చేశారన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస వసతులు లేవన్నారు. జిల్లాలో కొత్తగా ప్రారంభించిన గురుకులాలకు ఇప్పటికి సొంత భవనాలు లేవని, అద్దె భవనాలలో అరకొర వసతులతో నడుస్తున్నాయని తెలిపారు. కాలేజీలు విద్యాసంస్థల్లో కూడా లెక్చరర్స్, ఉపాధ్యాయులు, వార్డెన్స్ లేరని తెలిపారు. వందల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్న ఈ ప్రభుత్వం భర్తీ చేయడం లేదన్నారు. విద్యవ్యవస్థ జిల్లా వ్యాప్తంగా ఐదు సంవత్సరాల కిందట ప్రారంభమైన కేజీబీవీ కళాశాలలో బెంచీలు, సీసీ కెమెరాలు, ల్యాబ్స్ లేని పరిస్థితి బుధవారం జిల్లాలో ఉందన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాత్రలోఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా కార్యదర్శి ప్రశాంత్, అధ్యక్షుడు భరత్ ,నాయకులు మణికంఠ,రాధిక, మమత, శ్రీనాథ్ మణికంఠ, కార్తీక్, దస్తప్ప, తరుణ్, పాల్గొన్నారు.



వానల్లో హాయ్.. హాయ్!

- కనిపించని గొంగళ్ళు తట్టు సంచులు
- గొడుగు కన్నా చాలాసేపు రైన్ కోట్
- ముసురు వర్షంలో అందరికీ రక్షణగా
- వినియోగదారులను ఆకర్షించే విధంగా మార్కెట్లో రైన్ కోట్లు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

వర్షాకాలం రావడంతో రెయిన్ కోర్టు అవసరం పెరిగింది. మామూలు డ్రెస్ మాదిరి వీటిని వేసుకొని మనం బయటికి వెళ్ళగలం. అందరికీ అందుబాటులో తక్కువ ధరలు లభించే రైన్ కోట్లు అందర్నీ ఆకర్షిస్తున్నాయి. రోజంతా ముసురు వర్షం విశేష సమయంలో పొలం పనులు బయటకు వెళ్లే వారికి గొడుగుతో ఇబ్బంది కరం. బైక్ పై ప్రయాణం చేసే వారికి మరింతగా ఈ సమస్య వేధిస్తుంది. అందుకే అందరూ రైన్ కోట్ల వైపు ఆసక్తి చూపుతున్నారు. మీకు కొత్త రైన్ కోర్టు కొనాలవలసి వచ్చిన, మార్కెట్కు వెళ్లవలసిన అవసరం లేదు. ఇంట్లో కూర్చుని కూడా ఆన్లైన్లో నాణ్యమైన రైన్ కోట్లు కొనుక్కోవచ్చును. మీకు నచ్చిన నాణ్యంతో కూడిన రైన్ కోట్లు అందుబాటులో ఉన్నాయి. అవే మీకు రక్షణగా నిలుస్తాయి.,

కనిపించని గొంగళ్ళు గోనె సంచులు : వర్షాకాలం వస్తే పాతకాలంలో గొర్రె మందల్ కాపలాదారులు పశువుల కాపర్లు వరి నాట్లు పొలం పనులకు వెళ్లేవారు వర్షం నుంచి రక్షణగా గొంగళ్ల గోనెసంచులు కాగితపు కవర్లు వాడేవారు. నేడు అవి ఎక్కడ కనిపించడం లేదు. ఫ్యాషన్ అనే కాలంలో అందరూ ఇబ్బందులేని కంపెనీలు తయారు చేసే రైన్ కోట్ల వైపు మొగ్గు చూపుతున్నారు. వర్షంలో మీరు తడవకుండా రెయిన్ కోట్లు వేసుకోవచ్చు. కానీ అవి అంతగా ఆకర్షణీయంగా ఉండవు కాబట్టి చాలా మంది వాటి పట్ల అయిష్టత ప్రదర్శిస్తూ ఉంటారు. కానీ ఫ్యాషన్‌గా, స్టైల్‌గా కనిపించే రకరకాల రెయిన్ కోట్లు మార్కెట్లో దొరుకుతున్నాయి.

వానలో తడవకుండా రెయిన్ కోట్లు : వర్షాకాలంలో బయటకు వెళ్లేవారు తప్పక రైన్ కోట్లు కొనుగోలు చేస్తున్నారు. కానీ అవి అంతగా ఆకర్షణీయంగా ఉండవు కాబట్టి చాలా మంది వాటి పట్ల అయిష్టత ప్రదర్శిస్తూ ఉంటారు. కానీ ఫ్యాషన్‌గా, స్టైల్‌గా కనిపించే రకరకాల రెయిన్ కోట్లు మార్కెట్లో దొరుకుతున్నాయి. అవే ఇవి!ట్రాన్స్‌పరెంట్ రెయిన్‌కోట్: స్టైలిష్‌గా, ఎఫెక్టివ్‌గా ఉండే రెయిన్‌కోట్, ట్రాన్స్‌పరెంట్ డిజైన్లను కలిగి ఉంటుంది. తేలికగా ఉండే ఈ రెయిన్ కోట్‌ను తేలికగా హ్యాండ్‌బ్యాగ్‌లో క్యారీ చేయవచ్చు. త్వరగా ఆరిపోయే తత్వం కలిగి ఉండే ఈ రెయిన్ కోట్ ఎక్కువ కాలం మన్నుతుంది. యూనిఫామ్ సైజులో దొరికే ఈ రెయిన్‌కోట్ అందరికీ సరిపోతుంది.కనిపించాలనుకునే వారు ఇలాంటి రెయిన్ జాకెట్‌ను ఎంచుకోవచ్చు. ఈ వాటర్‌ప్రూఫ్, హుడెడ్ రెయిన్ జాకెట్లు ఎన్నో ఆకర్షణీయమైన రంగుల్లో దొరుకుతాయి. సాఫ్ట్‌షెల్ రకానికి చెందిన ఈ రెయిన్ జాకెట్, చల్లని గాలి నుంచి కూడా రక్షణ కల్పిస్తుంది. కాబట్టి జలుబు, దగ్గు లాంటి రుగ్మతల దరి చేరకుండా ఉంటాయి.

హుడెడ్ రెయిన్‌కోట్: 98శాతం పాలియస్టర్, 2శాతం రేయాన్ ఫ్యాబ్రిక్స్‌తో తయారయ్యే ఈ రెయిన్‌కోట్ రెగ్యులర్ ఫిట్‌ను కలిగి ఉంటుంది. ఈ వాటర్‌ప్రూఫ్ రెయిన్‌కోట్‌ను ప్యాక్ చేసుకోవడం కూడా తేలికే! తేలికపాటి, భారీ రెండు రకాల వర్షాలకూ తగినట్టు రూపొందిన ఈ రెయిన్‌కోట్ త్వరగా ఆరిపోయే గుణాన్ని కూడా కలిగి ఉంటుంది.పాంచొ స్టైల్‌లో రూపొందిన ఈరెయిన్‌కోట్ హై క్వాలిటీ మెటీరియల్, పియు కోట్‌ను కలిగి ఉంటుంది. వాన నుంచి ముఖానికి రక్షణ కోసం అడ్జస్ట్ చేసుకోగలిగే డ్రా స్ట్రింగ్స్‌తో కూడిన హుడ్ ఉంటుంది. తేలికగా మడత పెట్టగలిగేలా ఈ రెయిన్ కోట్ డిజైన్.

వాటర్‌ప్రూఫ్ ఫుల్ రెయిన్‌కోట్: షర్టు, ప్యాంట్‌ను పోలిన ఈ రెయిన్‌కోట్, తల నుంచి పాదాల వరకూ రక్షణ కల్పిస్తుంది. జీన్స్ ధరించే అలవాటున్న వాళ్లు ఈ రెయిన్‌కోట్‌ను ఎంచుకుని వానల్లో సురక్షితంగా ప్రయాణించవచ్చు. ఈ రెయిన్‌కోట్‌కు డబుల్ లేయర్ ప్రొటెక్షన్ ఉంటుంది కాబట్టి తడిచే వీలు ఏమాత్రం ఉండదు. పైగా ఇది రివర్సిబుల్ డిజైన్‌ను కలిగి ఉంటుంది. కాబట్టి రెండు వైపులా తిప్పి ధరించవచ్చు.

చిన్నారులకు రక్షణగా రైన్‌కోట్లు

వేసవి సెలవులు ముగిసి పాఠశాలలకు వెళుతున్న చిన్నారులకు రైన్ కోట్లు తప్పనిసరి అవసరం ఉంటుంది. పాఠశాలల ప్రారంభం అయినాయి. అదే సమయంలో వర్షాకాలంలో చిన్నారులు వర్షంలో తడిసిపోయే ప్రమాదం ఉంటుంది. చిన్నారులు గొడుగును ఉపయోగించి ఇంటికి రావడం కష్టం. వర్షంతో పాటు గాలి వీయడంతో చిన్నారులు గొడుగులు ఉపయోగించడం ఎంతో అవసరం. అందుకోసమే చిన్నారులు రెయిన్ కోట్‌లు ఉపయోగించడానికి అసక్తి చూపుతారు. మీరు మీ చిన్నారుల కోసం తల్లిదండ్రులు రైన్ కోట్లు కొనుగోలు చేస్తున్నారు.

నవతెలంగాణ
వనపర్తి
గురువారం 27 జులై 2022
2



గుంతల రోడ్లను బాగు చేయాలి

నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మండలంలోని జూరాల ప్రాజెక్టు రహదారిని బుధవారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మస్తీపురం గ్రామం నుండి ప్రియదర్శని జూరాల ప్రాజెక్టు వరకు రోడ్డు గుంతలు పడి ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఈ సమయంలో జూరాల ప్రాజెక్టు చూడడానికి చాలామంది సందర్శకులు వస్తుంటారని, రోడ్డును బాగు చేయాలని కోరారు. ఇదివరకు ఈ రోడ్డుకు నిధులు మంజూరైనవన్నారు. కాంట్రాక్టర్ మరొక కాంట్రాక్టర్‌కు ఇచ్చినట్లు తెలిసిందన్నారు. ఇద్దరి మధ్య సమన్వయ లోపంతో రోడ్డు నిర్మాణం చేపట్టలేకపోయారన్నారు. స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రోడ్డు బాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్, వనపర్తి జిల్లా కార్యదర్శి అయుబ్ ఖాన్, మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మస్తీపురం గ్రామ అధ్యక్షుడు సత్తన్న, మణివర్ధన్‌రెడ్డి, విష్ణు, అనిల్, కాసిం, హనుమంతు నాయక్, కేశవ్, పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ -రేవల్లి



మండల కేంద్రంలతో పాటు గ్రామాలలో కొన్ని రోజుల నుండి ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శివకుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ స్తంభాలు తాకరాదని సూచించారు. ప్రయాణికులు, రైతులు, వాహనదారులు జాగ్రత్తగా ఉండాలన్నారు. వర్షం కురిసేటప్పుడు చెట్ల కింద ఉండరాదని, కొమ్మలు విరిగే అవకాశాలు ఉంటాయన్నారు. ఉరుములు ఉరిమే సమయంలో ఫోన్ వాడకుండా స్విచ్ఆఫ్ చేయాలన్నారు. జాలర్లు చెరువులోకి చేపలు పట్టడానికి వెళ్లకూడదని ఎస్ఐ తెలిపారు. ప్రయాణ సమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయిన రాకపోకలకు ఇబ్బందులు కలిగితే పోలీసులకు తెలపాలని కోరారు.

ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ -ఆత్మకూర్



మండల పరిధిలో వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ కోరారు. ముఖ్యంగా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వేడి చేసిన నీటిని త్రాగాలని, నిలువ ఉంచిన ఆహారాలను వాడకూడదన్నారు. సీజనల్ వ్యాధులకు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కరెంటు స్తంభాలను దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను బయటకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రాకూడదని సూచించారు.

అధ్వానంగా రోడ్లు...

- ఇబ్బందుల్లో వాహనదారులు
- పట్టించుకోని పాలకులు

నవతెలంగాణ -పెబ్బేరు

రోడ్లు అధ్వానంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెబ్బేరు నుండి వనపర్తికి వెళ్లే ప్రధాన రహదారి దుస్థితి ప్రమాదాలకు నిలయంగా మారింది. పెబ్బేరు నుండి కంచిరావుపల్లి వరకు రోడ్డు వెడల్పుగా చేశారు. కానీ బీటీ రోడ్డు వేయకపోవడంతో గుంతలు ఏర్పడి వాహనాలకు తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నా పాలకులు, అధికారులు చోద్యం చూస్తూ కాలం గడుపుతున్నారని వాహనదారులు విమర్శిస్తున్నారు. వారం రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా ముసురువానాలు పడుతూ గుంతల నిండా నీరు చేరి బట్టలపై పడుతూ మురికి గుంతల్లో ఈత కొట్టినట్టు రోడ్లున్నాయన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంగా ఏర్పడ్డాక అవసరాల కోసము నిత్యం ప్రజలు వందల సంఖ్యలో వాహనాల్లో రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా పెబ్బేరు నుండి కంచిరావుపల్లి వరకు రోడ్డు మరీ అధ్వాన్నంగా మారడంతో కంచిరావుపల్లి గ్రామస్తులు మంగళవారం రోడ్డుపై నీరు నిలిచిన గుంతల్లో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. పురపాలక కేంద్రంలో కూడా ఇటీవల రోడ్లు వెడల్పు చేసి డ్రైనేజీలు నిర్మిస్తున్నప్పటికీ ప్రధాన



రహదారులు మాత్రం గుంతలమయంగా మారి వాహన దారులు, రోడ్డుపై నడిచే పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి తక్షణమే రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



రోడ్ల వెడల్పు చేశారు బీటీ రోడ్డు మరిచారు



పెబ్బేరు - వనపర్తి మధ్యలో రోడ్డు వెడల్పు పనులు చేశారు. బీటీరోడ్డు పూర్తిస్థాయిలో వేయకపోవడంతో ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాలకులు, అధికార యంత్రాంగం రోడ్డు నిర్మాణాలను చేపట్టి ప్రమాదాలను నివారించాలి పెబ్బేరు పురపాలక కేంద్రంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై వెళ్లే వాహనదారుడు పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెబ్బేరు బస్టాండ్ నుండి కర్నూల్ బైపాస్ వరకు సుభాష్ చౌరస్తా నుండి కంచిరావుపల్లి వరకు రోడ్లు మరింత అధ్వాన్నంగా తయారయ్యాయి.

-వ్యాకాస జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు

జిల్లా కేంద్రానికి వెళ్లాలంటేనే ఇబ్బంది..



అవసరాల కోసం జిల్లా కేంద్రానికి మోటార్ సైకిల్ పై వెళ్లాలంటేనే ఇబ్బందిగా ఉంది. పెబ్బేరు నుండి వనపర్తి వెళ్ళేందుకు సమయం ఎక్కువ పట్టడంతో పాటు రోడ్లన్నీ గుంతల మాయం కావడంతో వాహనాలు దెబ్బతింటున్నాయి. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. వెంటనే బీటీ రోడ్డు నిర్మాణాలను చేపట్టాలి.

-వాహనదారుడు రాములు

త్వరలోనే బీటీ రోడ్డు నిర్మాణం ప్రారంభిస్తాం..



పెబ్బేరు పురపాలక కేంద్రంలో ఇటీవల రోడ్ల వెడల్పు పనులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సహకారంతో చేపట్టాము ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఇవి పూర్తయిన వెంటనే బీటీ రోడ్డు పనులు చేపడతాం. అందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాం. ఎప్పటికప్పుడు గుంతలు పడ్డ చోట తాత్కాలికంగా గుంతలు పూర్చుతూ ఉన్నాము.

-మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి

ఇంటింటికి మొక్కలు పంపిణీ



నవ తెలంగాణ -పానగల్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి తండాలో గ్రామ సర్పంచ్ శాంతమ్మ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున అన్ని రకాల మొక్కలను పంపనిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటికి పంపణీ చేసిన మొక్కలను ప్రతి ఒక్కరు బతికించాలని కోరారు. నాటిన మొక్కలను బ్రతికించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్మద, వార్డు సభ్యులు, మహిళా సంఘాలు, ఫీల్డ్ అసిస్టెంట్ సోమ్లా నాయక్ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్, తదితరులు పాల్గొన్నారు

ఆధార్ ఫోన్ నెంబర్లు ఇవ్వాలి

నవ తెలంగాణ -ఆత్మకూరు

అమరచింత పట్టణంలోని వికలాంగుల, వితంతు, బీడీ కార్మికుల, చేనేత, ఒంటరి మహిళల పెన్షన్ తీసుకుంటున్న లబ్ధిదారులు తమ యొక్క ఆధార్ కార్డు నెంబర్, ఫోన్ నెంబర్లను పురపాలక సంఘంలో సమర్పించాని మున్సిపల్ కమిషనర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులు

నవతెలంగాణ -ఆత్మకూర్

అమరచింత పట్టణంలోని పదో వార్డులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇట్టి విషయం తెలుసుకున్న అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ జీ.ఎస్.గోపి, కాలిపోయిన స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. ఇట్టి కార్యక్రమంలో లైన్‌మెన్ రాజు, అలీ, పాష, కాలనీ వాసులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఆరోగ్య పథకం అమలు చేయాలి



నవతెలంగాణ -వనపర్తి

రాష్ట్రంలో జర్నలిస్ట్ హెల్త్ స్కీం పథకాన్ని వెంటనే అమలు చేయాలని టీయూడబ్ల్యూజే(ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధుగౌడ్ అన్నారు. జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం జిల్లా కేంద్రంలో జర్నలిస్టు యూనియన్ నాయకులు పోస్టల్ కార్డు ఉద్యమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ నుంచి పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులను పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైందని, అలాంటి జర్నలిస్టులు నేడు స్వరాష్ట్రంలో ఆరోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరించే జర్నలిస్టులు వార్తల సేకరణలో తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా పని చేస్తున్నారు. అలాంటి జర్నలిస్టులకు రాష్ట్రంలో ఎక్కడ కూడా జర్నలిస్ట్ హెల్త్ కార్డులు పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు హెల్త్ కార్డు స్కీమ్ పథకాన్ని రూ.2 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచుతున్నట్లు జీవో విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ పథకం రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ జర్నలిస్టులకు అమలు కావడం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలతో పాటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రిలో జర్నలిస్టులకు హెల్త్ కార్డు పథకము వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరావు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కొంతం ప్రశాంత్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కొండన్న యాదవ్, సీనియర్ జర్నలిస్టు ఉషన్న, మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ రాజు, పికిలి రాము, జిల్లా హెల్త్ కన్వీనర్ గంధం దినేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ధ్యారపోగు మన్యం, లట్టుపల్లి రవికాంత్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, సిల్మార్తి ఆంజనేయులు, కుమార్, తరుణ్, విష్ణు, శ్యాంసుందర్, ఫారుక్ పటేల్, విజయ్ పాల్గొన్నారు.

రైతులకు రైతుబంధు తక్షణమే విడుదల చేయాలి

నవతెలంగాణ -వనపర్తి :



రైతులకు రైతుబంధు తక్షణమే విడుదల చేయాలని రైతు సంఘం క్రిస్టల్ జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి మంగళవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా లక్ష రూపాయలు రుణమాఫీ చేయాలని కోరారు. ప్రభుత్వం రైతులకు రైతుబంధు 5ఎకరాల లోపు రైతులకు మాత్రమే నేటి వరకు అకౌంట్లో డబ్బులు వేశారు. కానీ మిగతా రైతులకు తక్షణమే రైతు బంధు ఇవ్వాలని వర్షాకాలం మొదలయ్యి వరి నాట్లు వేసే సమయంలోలో పెట్టుబడికి డబ్బులు లేక ఫర్టిలైజర్‌కు, ట్రాక్టర్ కిరాయిలకు, కూలీలకు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అధిక వడ్డీలకు అప్పులు తీసుకురావాల్సివస్తుంది. గతంలో పండిన పంటలకు రైతులు అప్పుల పాలై పాత అప్పులు కట్టలేక బ్యాంకులో అప్పులు పుట్టక రైతులు కష్టాలపాలయ్యే పరిస్థితి ఉన్నందున ప్రభుత్వం ఇప్పటికైనా రైతు సమస్యలను గుర్తించి తక్షణమే రైతులకు పెట్టుబడికి రైతుబంధు ఇచ్చి లక్ష రూపాయల రుణాన్ని మాఫీ చేయాలని రుణమాఫీ చేస్తామని చెపి నేటి వరకు అమలు చేయనందున బ్యాంకుల్లో అప్పులు పుట్టక రైతులు సరైన టైంలో రెన్యువల్ చేయించుకోక బ్యాంకులకు అధిక వడ్డీలు కట్టవలసి వస్తుంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే లక్ష రూపాయల రుణమాఫీ అదేవిధంగా రైతుబంధు ఇచ్చి రైతులను ఆదుకోవాలని వనపర్తి జిల్లా రైతు సంఘం డిమాండ్ చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తహసీల్దార్

నవతెలంగాణ -ఊట్కూర్

భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ తిరుపతయ్య బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ఆయా గ్రామాల్లోని సర్పంచులు, వీఆర్ఏలు మీ ప్రాంతాల్లోని ప్రజలను శిథిలావస్థలో ఉన్న ఇల్లు, పురాతన ఇళ్లలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. చెరువులు, బ్రిడ్జిలు పొంగి ప్రవహించే వీలున్నందున అక్కడ సమీప ప్రాంతాల్లో జనాలను కూడా సురక్షిత ప్రాంతాలకు చేరవేసి ఎటువంటి నష్టము జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే 48గంటలు భారీ వర్షాలు ఉన్నందున సర్పంచులు, వీఆర్ ఏలు ప్రమాదకరమైన ప్రాంతాల్లోని ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని తెలిపారు.

వర్షంలోనూ జీపీల సమ్మె

నవతెలంగాణ -వనపర్తి



నిరంతరాయంగా కురుస్తున్న భారీ వర్షంలోనూ మొక్కవోని దీక్షతో జీపీ కార్మికులు పట్టుదలతో పోరాటం చేస్తున్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపట్టిన జీపీ కార్మికుల సమ్మె బుధవారానికి 21వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ, స్వచ్ఛ తెలంగాణలో క్రియాశీల పాత్ర పోషిస్తున్నారన్నారు.జనారోగ్యం కోసం తమ ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల కు 11వ పీఆర్సీ జీవో నెంబర్ 60 ప్రకారం సఫాయి కార్మికులకు రూ.15,600, కారోబార్ బిల్ కలెక్టర్, ట్రాక్టర్ డ్రైవర్లకు రూ.19,500 వేతనం ఇవ్వాలని, ప్రమాద భీమా రూ.10 లక్షలు, సాధారణ మరణానికి రూ.5 లక్షలు భీమా కట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న 50వేల మంది పంచాయతీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సందర్భంగా కేసీఆర్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిస్టం రద్దుచేసి అందరిని రెగ్యులరైజ్ చేస్తానని చెప్పి ఇచ్చిన మాట తప్పినాడని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016 అక్టోబర్ 26 తీర్పు ఇచ్చిన రాష్ట్రంలో అమలు చేయలేదన్నారు. సఫాయి కార్మికులు సిఫాయిల్ల ఉద్యమిస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని అన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాకృష్ణ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, వనపర్తి మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు రాంచంద్రయ్య, సాయన్న, నర్సమ్మ, బాలకిష్టయ్య, దాసు, మోహన్, స్వామి పాల్గొన్నారు.

అధికారుల మాటలు నీటి మూటలే



నవ తెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మండల పరిధిలోని కొంకణ్‌వానిపల్లె, మద్దూరు గ్రామాల మధ్య ఉన్న ఊరవాగుపై ఉన్న బ్రిడ్జి ప్రదేశాన్ని బుధవారం స్థానిక సీపీఐ నాయకులు మల్లేష్, కుతుబ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాకపోకలకు నిమిత్తం నిర్మాణానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి రూ.5లక్షల కేటాయిం చారు, అయితే కాంట్రాక్టర్ 3 పైపులు, రెండు పక్క గోడలతో బ్రిడ్జి నిర్మాణం చేసి దానిపై మట్టి పోశారన్నారు. గత నెలలో వరద నీరు వచ్చి బ్రిడ్జి ప్రాంతం నీటితో మునిగిపోయింది. గ్రామస్తులతో ఆందోళన కార్యక్రమం నిర్వహించగా అప్పటికప్పుడు అధికారులు 15రోజుల్లో నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు నెల రోజులు గడుస్తున్నా అధికారులు పత్తలేకుండా పోయారని ఆరోపించారు. ప్రస్తుతం బ్రిడ్జి ప్రదేశంలో నీరు నిలవడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆటో అంజి, కృష్ణయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

శిథిలావస్థ ఇళ్లల్లో నివసిస్తున్న వారిని రక్షించాలి

నవతెలంగాణ -వనపర్తి

శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివసిస్తున్న పేదలను గుర్తించి రక్షణ కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.కళావతమ్మ, పట్టణ కార్యదర్శి రమేష్ బుధవారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. వరుసగా కురుస్తున్న తుఫాను వర్షాల వల్ల వనపర్తి పట్టణం, గ్రామాల్లో శిథిలావస్థకు చేరిన ఇళ్లలోనే ప్రమాదమని తెలిసిన విధిలేక చాలామంది పేదలు తలదాచుకుంటున్నారని పేర్కొన్నారు. ముసురు వర్షాలకు అవి కూలే ప్రమాదం పొంచి ఉందని గ్రామ కార్యదర్శులు, వీఆర్ఏల ద్వారా అలాంటి ఇళ్ళను వెంటనే గుర్తించాలని కోరారు. వర్షాలు తగ్గే వరకు స్థానికంగా ఖాళీగా ఉన్న ఇతరుల ఇళ్లను గుర్తించి, అందులోకి తరలించి రాగల ప్రమాదాలను నివారించాలని కోరారు. ముసురు వర్షాలకు గోపాల్‌పేట జర్నలిస్ట్ కృష్ణయాదవ్ ఇల్లు, కొత్తపల్లి మండలం భూనీడులో ఆశమ్మ అనే మహిళ ఇల్లు కూలిందని పేర్కొన్నారు.

జూనియర్ పంచాయతీ సెక్రెటరీలకు సూచికల పరిశీలన

నవతెలంగాణ -వనపర్తి

నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ సెక్రటరీలను రెగ్యులరైజ్ చేయడంలో భాగంగా వారి ప్రదర్శన సూచికలను పరిశీలించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతి రావు అన్నారు. బుధవారం ఉదయం జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా అటవీ శాఖ అధికారితో కలిసి చిన్నమ్ గుంట పల్లి గ్రామ పంచాయతీ ని సందర్శించి అక్కడి పంచాయతీ సెక్రెటరీ పని తీరు, ప్రదర్శన సూచికను పరిశీలించారు. గ్రామంలో నాటిన హరిత హారం మొక్కలు, ఎవెన్యు ప్లాంటేషన్, సెగ్రిగేశన్ షెడ్, గ్రామ పరిశుభ్రత ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 4 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ సెక్రటరీ లు 78 మంది ఉన్నారని, వారి పని ప్రదర్శన ఆధారంగా వారిని రెగ్యులరైజ్ చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే అన్ని గ్రామ పంచాయతీలు సందర్శించి నివేదిక



ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా పంచాయతీ అధికారి సురేష్, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి,డి.యల్.పి. ఒ తదితరులు అదనపు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు



నవతెలంగాణ -రేవల్లి

నాగపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు అనుకొనివిద్యుత్ స్తంభాలకు ట్రాన్స్‌ఫార్మర్‌ను రెండు అడుగుల ఎత్తులో ఏర్పాటు చేశారు. హైస్కూల్ దగ్గర నాలుగు అడుగుల ఎత్తులో చేతికి అందే విధంగా పెట్టారు. నిత్యం రోడ్డు నుంచి విద్యార్థులు పాఠశాలలకు వెళ్తుంటారు. గ్రామస్తులు, వాహనదారులు కూడా ఈ దారిగూండా పోతుంటారు. ఏ క్షణంలోనైనా విద్యుత్ ఘాతానికి గురయ్యే అవకాశం



ఉందని స్థానికులు విద్యార్థులు భయందోలన చెందుతున్నారు.

త్యాగాలకు ప్రతీక మొహర్రం



నవతెలంగాణ -రేవల్లి

రేవల్లి మండల పరిధి నాగపూర్ గ్రామంలో గొప్ప పండుగ జరుపుకుంటున్న మొహర్రం, పీరు అనే సుఫీతత్వానికి సంబంధించినది. ఈ పండుగలో కుల మత భేదాలు లేకుండా 'పీర్ల' పండగ సందర్భంగా గ్రామస్తులు సంబరాలు జరుపుకుంటున్నారు. అస్సలు మొహరం ఎలా వచ్చిందంటే, నిజ విశ్వాసం కోసం ప్రాణ త్యాగం చేసిన మహమ్మద్ ప్రవక్త ముని మనవడు 'హజ్రత్ ఇమామ్ హుస్సేన్' ను స్మరిస్తూ మొహర్రంని జరుపుకుంటారని పురాణంలో ఉందని పెద్దలు తెలిపారు. 'పీరు' అనగా ఆధ్యాత్మిక గురువు అని అర్థం మొహరాన్ని షియా తెగ వాళ్ళు పాటిస్తారు. మొహర్రం పండుగ ముస్లింలకు చాలా ముఖ్యమైనది. ఇందులో హిందువులు కూడా పాల్గొంటారు.

పవిత్రంగా జరుపుకునే పండగలో..

మొదటి రోజు నుండి పది రోజుల పాటు ఈ ఉత్సవాన్ని నిర్వహించడం సాంప్రదాయం.తొలి రోజు నుండి పది రోజుల వరకు వివిధ రకాల అలంకరణలు, ప్రార్థనలు చేస్తారు. ఈ సందర్భంగా చాలా మంది బెల్లం తో తయారు చేసిన తీపి పదార్థాన్ని, అలాగే రొట్టెలను సమర్పించుకుంటారు. ఈ పవిత్రమైన సమయంలో అపవిత్రమైన విషాలు పాటించారు. ఈ సందర్భంగా హజరత్ ఇమామ్ హుస్సేన్‌కు గుర్తుగా పంజా(ప్రతిమ) లను గ్రామాలలో ఊరేగించి తమ సంతాపాన్ని తెలియజేస్తారు. దీనికి ముందు ఎర్రగా మండుతున్న 'అలై' చుట్టూ తిరుగుతూ అగ్నిలో పాదాలపై నడుస్తారు. అగ్నిలో నడుస్తున్న సమయంలో దేవుడు ఒంటిపై ఉంటాడని వారి పాదాలకు ఏ చిన్న గాయం, ఎటువంటి ప్రమాదం జరగదని ఇదంతా మహిమే అని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ పద్ధతిని పూర్వకాలం నుండి నేటి ఆధునిక కాలంలోనూ ఆనవాయితీగా వస్తుంది అని గ్రామస్తులు దీనిని ఇలాగే కొనసాగిస్తున్నామన్నారు.



గర్భిణులను గుర్తించి సకాలంలో టీకాలు ఇవ్వాలి : కలెక్టర్

నవ తెలంగాణ కందనూలు

జిల్లాలో మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పి ఉదయ్ కుమార్ సూచించారు. కమీకృత జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో మిషన్ ఇంద్రధనస్సుపై బుధవారం నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యా ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో ప్రతీ పిల్లవాడికి, గర్భిణికి వ్యాధి నిరోధక టీకాలు అందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమయానుసారంగా టీకాలు తీసుకోని పిల్లలు, గర్భిణులను గుర్తించి సకాలంలో టీకాలు ఇవ్వడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు.ఆగస్టు 7 నుంచి 12, సెప్టెంబర్ 11 నుంచి 16, అక్టోబర్ 9 నుంచి 16 తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వివరించారు. వ్యాక్సిన్ తీసుకోని పిల్లలు, గర్భిణులను గుర్తించేందుకు ప్రతీ గ్రామంలో హెడ్‌కౌంట్ సర్వే నిర్వహించి పకడ్బందీగా యాక్షన్‌ప్లాన్ తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ సుధాకర్ లాల్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రవి నాయక్, డిప్యూటీ డిఎంఎస్ వెంకట దాస్, జిల్లాలోని వైద్యాధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.



వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ -కల్వకుర్తి



మరో రెండు రోజులపాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రజలకు సూచించారు. ఆయన బుధవారం నవ తెలంగాణతో మాట్లాడారు. ప్రజలు అత్యవసరమైతేనే బయటకి రావాలని ఆయన కోరారు. ముఖ్యంగా విద్యార్థులకు ప్రభుత్వం సెలవులు ఇచ్చినందున వారు ఇంట్లోనే ఉండి చదువుకోవాలని కోరారు. వాగులు వంకలు దాటే సమయంలో రైతులు వ్యవసాయ కూలీలు జాగ్రత్తలు వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వరద ప్రాంతాలలో ప్రభుత్వం ప్రతిష్ఠమైన చర్యలు తీసుకుంటుందని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు చేపట్టిందని ఆయన గుర్తు చేశారు. విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున విద్యుత్ స్తంభాలను ఎట్టి పరిస్థితుల్లో తాకరాదని కోరారు.

ఉల్పారా మొల్గర బ్రిడ్జి పనుల సర్వే

నవతెలంగాణ - వంగూరు

ఉల్పర మొల్గర మధ్య దుందుభి వాగు పై వంతెన నిర్మాణా పనులు వెంటనే సర్వే బుధవారం నిర్వహించారని ఉల్పర సర్పంచి శ్రీజ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.35 కోట్లు మంజూరు కావడం పట్ల మూడు నాలుగు గ్రామాల ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు .మండల పరిధిలోని గ్రామం ఉల్పర- మొల్గర మధ్య దుందుభి వాగు పై వంతెన నిర్మాణానికి రూ.35 కోట్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే టెండర్లు వేసి వంతెన నిర్మాణం పనులు వేగవంతంగా చేసి రాకపోకలకు అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. వంతెన నిర్మాణం కోసం దశాబ్దాల నుంచి వేచి చూస్తున్న వాహనదారులు, ప్రజల చిరకాల కోరిక తీర్చిన ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ గారేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ- తెలకపల్లి

గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని యోగ భవనంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆదేశంతో తెలకపల్లి గ్రామ బూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, మండల పార్టీ సీనియర్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హెూంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించాలి..

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూలు జిల్లా లో పనిచేస్తున్న 198 మంది హెూంగార్డులు అందరికీ వెంటనే పర్మినెంట్ చేయాలని జిల్లా ఎస్పీ కే మనోహర్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెూంగార్డులకు రెగ్యులర్ ఉద్యోగంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని చనిపోయిన హెూంగార్డులకు ఫ్యామిలీకి కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలన్నారు. హెూంగార్డుకు రెగ్యులర్ ఉద్యోగం తో పాటు ఆరోగ్య భద్రత కల్పించి, చనిపోయిన హెూంగార్డు కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలో పనిచేస్తున్న హెూంగార్డులు రాజా మల్లయ్య తిరుపతి యాదయ్య పాల్గొన్నారు

"మీ సేవ" లో " మత్స్య సేవా" పోర్టల్ ద్వారా చెల్లించాలి

నవతెలంగాణ- కందనూలు

అధ్యక్షులు మరి కార్యదర్శులకు తెలియజేయడమేమనగా ఈ సంవత్సరం నుండి అనగా 2023-24 (ఫస్లీ 433) నుండి ఆయా సంఘాల పరిధిలో ఉండే చెరువులు, కుంటలు మరియు రిజర్వాయర్లకు చేపల హక్కులకు సంబంధించిన లీజు/కౌలు రఖంను "మీ సేవ" లో " మత్స్య సేవా" పోర్టల్ ద్వారా చెల్లించవలసిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినది. కావున మీ సంఘం పరిధిలో ఉండే చెరువులు, కుంటలు మరియు రిజర్వాయర్లకు సంబంధించిన కౌలు రఖంను సమీపంలో నుండే " మీ సేవ సెంటర్" కు వెళ్లి " మత్స్య సేవా పోర్టల్ ద్వారా మాత్రమే చెల్లించాలని జిల్లా మత్స్య శాఖ అధికారి డాక్టర్ లక్ష్మప్ప బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మిగతా సమాచారం కొరకు మత్స్య శాఖ అధికారులను సంప్రదించాలి ఆయన కోరారు.

అరుణాచల గిరికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ కందనూలు

పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరికి నాగర్ కర్నూల్ డిపో నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు నాగర్ కర్నూల్ ఆర్టిసి డిపో మేనేజర్ టి దేవరాజు బుధవారం నాడు ఒక ప్రకట నలో తెలిపారు. ఈ బస్సు జులై 30వ తేది రాత్రి 10 గంటలకు నాగర్ కర్నూల్ నుండి బయల్దేరి వయా వనపర్తి ద్వారా మరుసటి రోజు ఉదయం 6 గంటలకు కాణిపాక విఘ్నేశ్వరుడి దర్శనం అనంతరం మళ్లీ 1 గంటలకు బయల్దేరి వేలూరులోని గోల్డెన్ టెంపు ల్ దర్శనం అనంతరం రాత్రికి ఏడు గంటలకు బయల్దేరి అరుణాచలం రాత్రి తొమ్మిది గంటలకు చేరుకుంటుంది ఒకటో తేదీ అరుణాచలంలో గిరి ప్రదర్శన దర్శనం అనంతరం సాయంత్రం 6 గంటలకు అరుణాచలంలో బయలుదేరి వనపర్తి మీదుగా నాగర్ కర్నూల్ తిరుగు ప్రయాణం ఉంటుందని తెలిపారు. బస్సు టికెట్ ధర ఒక్కొక్కరు రూ.3200 ఉంటుందని తెలిపారు , ఈ బస్సు టికెట్ ను ఆర్టీసీ వెబ్ సైట్ ద్వారా కూడా బుక్ చేసుకోవచ్చని తెలిపారు ఇతర వివరాలకు 9959226288, 7382827591,7382827527 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

మైనారిటీ వెల్ఫేర్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూ

నవతెలంగాణ-తాడూరు

మైనార్టీ వెల్ఫేర్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం మండల ప్రజాపరిషత్ నందు స్క్రీనింగ్ మరియు సెలక్షన్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు మొత్తము మూడు యూనిట్ల కు గాను దరఖాస్తు చేసిన 68 మందిలో 63 మంది ఇంటర్వ్యూలకు హాజరైనారు.ఇంటర్వ్యూలకు హాజరైన వారి నుంచి లబ్దిదారులను ఎంపిక చేసి సబ్సిడీ మంజూరు నిమిత్తం జిల్లా కార్యాలయానికి సిఫారసు చేయడం జరుగుతుందని ఎంపీడీవో బి గంగామోహన్ తెలిపారు పిఏఓ లక్ష్మణ్ ఏపీఎం తిరుపతయ్య, బ్యాంకు అధికారులు ఓ.జైపాల్ బ్రాంచ్ మేనేజర్ ఎస్బిఐ ఐతోలు ఎస్ అనిల్ కుమార్ బ్రాంచ్ మేనేజర్ ఏపీజీవీబీ తాడూరు సత్యనారాయణ బ్రాంచ్ మేనేజర్ ఎస్బిఐ నాగర్ కర్నూల్ పి.జోషి ఫీల్డ్ ఆఫీసర్ ఏపీజీవీబీ అవంచ తదిరులు పాల్గొన్నారు

డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తు లకు అపూర్వ స్పందన

- ఆగస్టు 2వ తేదీ వరకు దరఖాస్తులు

నవతెలంగాణ - కందనూలు

ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో తమ ఎం జె ఆర్ ట్రస్ట్ ద్వారా నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది.. యువతి యువకులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయనికి చేరుకొని తమ డ్రైవింగ్ లైసెన్స్ కొరకు అప్లై చేసుకున్నారు..కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్పందన రావడం పట్ల ఎమ్మెల్యే శ్రీ మర్రి జనార్దన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.. ఇంకా ఆగస్టు 2వ తేదీ వరకు దరఖాస్తులు ఫారాలు అందజేయడం జరుగుతుంది అన్నారు,ఇంకా లైసెన్స్ లేని యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని ఎమ్మెల్యే అన్నారు..

రేవంత్ రెడ్డి దెబ్బకు.. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్





నవతెలంగాణ- కల్వకుర్తి

టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి అమెరికాలో 24 గంటల విద్యుత్ పై చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాష్ట్రంలో దుమారం రేపాయి. ఈ నేపథ్యంలో అప్పటివరకు వ్యవసాయానికి కేవలం 14 నుంచి 16 గంటల విద్యుత్ సరఫరా మాత్రమే అయ్యేది. రేవంత్ రెడ్డి మాట్లాడిన మరుసటి రోజు నుంచి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారు. గత సంవత్సర కాలంగా సాయంత్రం ఐదు గంటల 45 నిమిషాల నుంచి రాత్రి 11 గంటల వరకు వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్ నిలుపి వేసి కేవలం సింగిల్ ఫేస్ సరఫరా మాత్రమే చేసేవారు. 24 గంటల విద్యుత్ పై అధికార ప్రతిపక్ష పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం జరిగింది. ప్రస్తుతం వ్యవసాయానికి ఎలాంటి కోతలు లేకుండా 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు రైతులు తెలిపారు. రేవంత్ దెబ్బతో వ్యవసాయానికి 24 గంటల కరెంటు వస్తుందని వివిధ గ్రామాల రైతులు అభిప్రాయపడ్డారు. గత వారం రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండడంతో విద్యుత్ వినియోగం పూర్తిగా తగ్గిపోయింది.

పటిష్టమైన పునాదులతో అచ్చంపేట అభివృద్ధి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు



అచ్చంపేట రూరల్ : దీర్ఘకాలికంగా, శాశ్వతంగా నిలిచిపోయే విధంగా నిర్దేశితమైన విజన్తో అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి పటిష్టమైన పునాదులు వేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం నాడు అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ అచ్చంపేట నియోజక వర్గంలోని ప్రజల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని అచ్చంపేట పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని పూర్తిస్థాయిలో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవడంతో ప్రజలు తమ ఆరోగ్యాలను బాగు చేసుకుం టున్నారన్న అక్కసుతో మాజీ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ వృత్తి రీత్యా ప్రైవేట్ వైద్యుడు అయి నందుననే 100 పడకల ఆసుపత్రిలో సరైన వసతులు లేవని, డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదని వ్యాపార కోణంలో వంద పడకల ఆసుపత్రిని అబాసు పాలు చేసి తన పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నిస్తున్న విషయం ప్రజలు గమనిస్తున్నారని , రానున్న ఎన్నికలలో ప్రజలు ఇచ్చే తీర్పుతో డిపాజిట్ కూడా గల్లంతై శాశ్వతంగా రాజకీయంగా కనుమరుగయ్యే రోజు త్వరలోనే ఉందని ఆయన అన్నారు. రాజకీయాలబ్ధికై తనను 100 కోట్లకు అమ్ముడు పోయారని విష ప్రచారం చేస్తున్నారని, 200 కోట్లతో అచ్చంపేట నియోజకవర్గాన్ని పలు అభివృద్ధి పనులతో సస్యశ్యామలం చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు నిధులు మంజూరు చేయడంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి నాపై ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. ఉప్పునుంతల, వంగూరు మండ లాలను కలుపుతూ నూతనంగా ఏర్పాటు చేయనున్న ఉల్పర- మొల్గర మధ్య దుందుభి వాగు పై వంతెన నిర్మాణానికి రూ.35 కోట్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే టెండర్లు వేసి వంతెన నిర్మాణం పనులు వేగవంతంగా చేసి రాకపోకలకు అంతరాయం కలగకుండా కృషి చేస్తామనీ అన్నారు. మైనార్టీలకు అవసరమైన ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం రూ.2కోట్లు మంజూరు అయ్యాయని, రాష్ట్రంలోనే వికలాంగులకు ఇచ్చే పెన్షన్కు అదనంగా 1000/- లు పెంచి వారికి తోడుగా నిలబడుతున్నట్లు తెలిపారు. సముద్ర మట్టం నుండి 600 మీటర్ల ఎత్తులో ఉన్న అమ్రాబాద్ మండలానికి నిరంజన్ షావలి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. సీఎం కేసీఆర్ గారికి భక్తి భావం ఉండడంతో మన తెలంగాణలోని యాదాద్రి ఆలయాన్ని అద్భుత ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని ఇతర దేవాలయాలను కూడా ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, మండలాల పార్టీల అధ్యక్షులు పర్వతాలు ముదిరాజ్, రవీందర్, మద్దిమడుగు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ విష్ణుమూర్తి, కౌన్సిలర్ రమేష్ రావు, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, శంకర్ మాదిగ, సోమ్లా నాయక్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆదివాసి విద్యార్థులకు నోటు బుక్స్ వితరణ

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో గల శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు అనుబంధంగా నడుస్తున్న వనవాసీ సేవా ప్రకల్ప బాలుర హాస్టల్ విద్యార్థులకు వాసవి క్లబ్ డైమండ్ ఇంటర్ నేషనల్ అచ్చంపేట శాఖ వారి ఆధ్వర్యంలో బుధవారం 150 నోట్ బుక్స్ డోనెట్ చేయడం జరిగిందని పాఠశాల సహా ప్రధానాచార్యులు మంతటి క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు పోల సాయిరాం , కోట భాస్కర్, మంతటి నారాయణ, కేతేపల్లి వెంకటేష్, పర్వతాపురం మాధవి, ఉదయ కుమారి, పోల సాయిరాం, పోల స్వామి, వినోద్ కుమార్, పోలిశెట్టి నరేష్, సాయి ప్రసాద్, వెంకటేష్, రమేష్, పరమేశ్వర్, వెంకటయ్య, శ్రీనువాసులు, సురేష్ , హరిష్ పాల్గొన్నారు.

30న ప్రజా బేరి సభను విజయవంతం చేద్దా: జూపల్లి

కొల్లాపూర్ : ఉరుములు మెరుపులతో వర్షం కురిసిన కొల్లాపూర్ లో 30వ తేదీన నిర్వహించే ప్రజాబెరి సభ ను విజయవంతం చేయాలని జూపల్లి అనుచరులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అభిమానులకు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. బుధవారం ఎస్ఎం గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ప్రియాంక గాంధీ వస్తుండడంతో కొల్లాపూర్ నియోజకవర్గ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్ రావు కాంగ్రెస్ ముఖ్య నాయకులు హజరై జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జూపల్లి కృష్ణారావు అనుచర వర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

. ప్రధానమంత్రి మోడీ రాజీనామా చేయాలి

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన పదవికి రాజీనామా చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ డిమాండ్ చేశారు.బుధవారం అచ్చంపేట నియోజకవర్గంలోని వికలాంగుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రం లో నాలుగు నెలల నుంచి శాంతిభద్రతలు అదుపుతప్పయని, సుమారు 200 మంది ప్రాణాలు పోయిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనం వహించడం సిగ్గుచేటు అన్నారు. ఈ మరణ హెూమానికి ప్రధాని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని అన్నారు.

తెలకపల్లి : మణిపూర్ లోని మే నెల నుండి మైతి కుకీ తెగలకు మధ్యన జరుగుతున్న హింసాత్మక ఘటనలకు ఆరాష్ట్ర, కేంద్ర బిజెపి ప్రభుత్వాలు బాధ్యత వహించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిపేట భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

స్కూల్ స్వీపర్లు అవస్థలు పడుతున్న పట్టించుకోని ప్రభుత్వం : సీఐటీయూ



కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిషత్ మండల పరిషత్ స్కూల్లో పనిచేస్తున్న స్వీపర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారికి వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని వేతనాలు పెంచాలని తెలంగాణ స్కూలు స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో వంటి కాలు పై నిలబడి నిరసన చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 160 మంది స్కూల్ స్వీపర్లు కేవలం 1623 అతి తక్కువ వేతనంతో బ్రతుకు బండి లాగిస్తున్నారని దీని మూలంగా ఆర్థికంగా చితికిపోయి స్కూలు స్వీపర్లు తీవ్రంగా నష్టపోయారని న్నారు జీవితాంతం విధులు నిర్వహిస్తూ మరణించిన స్వీపర్ల కుటుంబాలకు కనీసం పెన్షన్ సౌకర్యం కూడా లేదని ఆయన ఈ సందర్భంగా అన్నారు తెలంగాణ వస్తే మా ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయని ఆశపడ్డ స్కూల్ స్వీపర్ల కునిరాశ మిగిలిందని ఆయన అన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ స్కూల్ స్వీపర్ల కు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని చనిపోయిన ఉద్యోగి స్థానంలో వారసుల ఉద్యోగాలు కల్పించాలని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్ వెంకటయ్య గౌడ్ అర్జున్ మామదల్లి రామస్వామి నారాయణ గౌడ్ వెంకటయ్య గౌడ్ నారాయణ నిరంజన్ పుల్లయ్య జయమ్మ అర్ధారళి నారాయణ ఈశ్వరమ్మ రామేశ్వరమ్మ పాల్గొన్నారు

'మిషన్ ఇంద్రధనస్సు' ద్వారా వంద శాతం టీకాలు వేయించాలి

నవతెలంగాణ- కందనూలు

వ్యాధి నిరోధక టీకాలు వేసుకోని పిల్లలకు ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబర్ నెలల్లో మిషన్ ఇంద్రధనస్సు ద్వారా వంద శాతం టీకాలు వేయించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సుధాకర్ లాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం నాగర్ కర్నూలు సమీకృత కార్యాలయ సమావేశ మంది రంలో ఉధృత మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ టీకాలు వేయించడం ద్వారా పిల్లలో వ్యాధి నిరోధక వ్యవస్థ పెరిగి రోగంతో పోరాడే శక్తి వస్తుందన్నారు. తద్వారా శిశు మరణాలను నిరోధించవచ్చునని తెలిపారు. అదేవిధంగా వాతావరణ మార్పుల పై ప్రజలకు వచ్చే వ్యాధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాలు, ఏఎన్ఎంలు ఇంటింటి సర్వే నిర్వహించాలని, ఇందులో టీకాలు వేసుకోని వారిని గుర్తించి టీకాలు వేయించాలన్నారు.వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి,ప్రభుత్వ జర్నల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రఘు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ డాక్టర్ అజార్, డాక్టర్ శివ శంకర్ డాక్టర్ కృష్ణమోహన్, డీఐవో రవి కుమార్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వెంకట దాస్ డిపి ఓ రేనయ్య, ప్రోగ్రాం అధికారులు విజయ్ కుమార్ విద్యాసాగర్, మండలాల మెడికల్ అధికారులు సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

' జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి '



కల్వకుర్తి : కల్వకుర్తి మండల పరిషత్ కార్యాలయం ఎదుట బుధవారం గ్రామపంచాయతీ కార్మికులు మోకాళ్లపై కూర్చుని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.,

తెలకపల్లి : తెలకపల్లి మండల కేంద్రం లోని నెహ్రూ చౌరస్తాలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె చేశారు. జిల్లా ఎంప్లాయిస్ యూని యన్ అధ్యక్షులు తుమ్మ మహేష్ , మండల వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : బిజినపల్లి మండల కేంద్రంలోనీ మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యపాక హనుమంతు, సీఐటీయూ జిల్లా నాయకులు బోనాసి శుభాకర్ , గ్రా పం యూనియన్ నాయకులు స్వామి మైబూస్ మల్లేష్ శివ లక్ష్మయ్య శ్రీరామ్ ఎల్లయ్య రామచంద్రయ్య వెంకటయ్య కొండయ్య బుచన్న విష్ణు ,కృష్ణయ్య కేశమ్మ సుల్తాన్, అమ్మ నరసమ్మ ,అలివేలమ్మ ,ప్రమీల, భాగ్యలక్ష్మి ,చిట్టెమ్మ,కాంతమ్మ ,నాగమ్మ చిన్నమ్మ ,తదితరులు పాల్గొన్నారు

వెల్దండ : మండల కేంద్రంలో సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న దీక్షలకు మద్దతుగా బుధవారం వెల్దండ బీజేపీ నాయకులు,ఆచారి సహకారంతోరూ .5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి తాలూకా ఇన్చార్జ్ శేఖర్ రెడ్డి , బిజెపి మండల అధ్యక్షులు విజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్ లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మోహన్ రెడ్డి , జంగయ్య యాదవ్ , రఘూన్సిరామ్ తదితరులు పాల్గొన్నారు.

రూర్బన్ మిషన్ పనులను పూర్తి చేయాలి : కలెక్టర్

కందనూరు : కలెక్టర్ తన చాంబర్లో పెద్ద కొత్తపల్లి మండలం వెన్న చర్ల క్లస్టర్లు కొనసాగుతున్న రూర్బన్ స్కీం ద్వారా కేటాయించిన పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రూర్బన్ స్కీం ద్వారా పెద్దకొత్తపల్లి మండలంలో పెద్ద కారు పాముల గ్రామంలో చేపట్టిన నాలుగు కోట్ల రూపాయలతో మ్యాంగో కోల్డ్ స్టోరేజ్, 1 కోటి పదిలక్షలతో మామిడి రైతుల మార్కెటింగ్ పనులపై సమీక్షించారు.మామిడి కోల్డ్ స్టోరేజ్ ఇప్పటివరకు 1 కోటి 28 లక్షల రూపాయలు విడుదల చేశారు. ఆగస్టు చివరి నాటికి పూర్తి చేయాలని అందుకు అవసరమైన నిధులను విడుదల చేస్తామని తెలిపారు. అటవీశాఖ ఆధ్వర్యంలో 1 కోటి 15 లక్షలతో చేపట్టిన పనులను రానున్న 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. వివిధ రకాల అభివృద్ధి పనులు ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులు సమీక్షించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల కుమార్ దీపక్, జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నర్సింగ్ రావు, ఈఈ పిఆర్ దామోదర్ రావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రావు, ఈడబ్ల్యూడిసి డిఈ ప్రతాప్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఎల్‌వోసి లెటర్ అందజేత

కందనూలు : వెన్నెముక సమస్యతో బాధపడుతున్నా . ప్రతాప్ రెడ్డి కి మెరుగైన వైద్య చికిత్స కోసం 2 లక్షల అందజేసిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఇటీవల మొదటి విడత 1 లక్ష రూపాయల ఎల్‌వో సి అందజేశారు. హైద రాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో నాగర్ కర్నూల్ మండలంలోని శ్రీపురం గ్రామానికి చెందిన . ప్రతాప్ రెడ్డి గత కొన్ని రోజులుగా వెన్నుముక సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు, ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవు తున్న సందర్భంలో మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేకపోయారు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి ఆయనకు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇటీవల 1 లక్ష రూపాయల ఎల్ ఓ సి అందజేసి మళ్ళీ ఈరోజు మరో 2,00,000 లక్షల రూపాయలు ఎల్ వో సి లెటర్ ను ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

వర్షానికి కూలిన 2 మిద్దె ఇల్లు

పెద్దకొత్తపల్లి : గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని జగన్నాథపుర్ గ్రామంలోని ఎండి జహంగీర్ పాషా ఇల్లు, కొండలయ్య ఇండ్లు మంగళవారం రాత్రి కూలి పోయాయి. విషయం తెలిసినా వెంటనే టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు స్పందించి వారి కుటుంబానికి 2000 రూపాయలను ఆర్థిక సాయం అందించారు. ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి, ఫోను ద్వారా తెలుపగా త్వరలోనే వారికిడబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయిస్తానని హామి ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

పెద్దాపూర్‌కి ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేయాలని వినతి..

వెల్దండ : పెద్దాపూర్ గ్రామానికి ప్రత్యేక ఏర్పాటు చేసి 24 గంటలకు కరెంటు సదుపాయం కల్పించాలని గ్రామ సర్పంచ్ గోరటి శ్రీనివాస్ బుధవారం విద్యుత్ శాఖ ఎస్సీ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లెటర్ ప్యాడ్ తో పోచమ్మ దేవాలయానికి కరెంటు సరఫరా చేయాలని , గ్రామంలో గత కొన్ని రోజులుగా కొన్న విద్యుత్ సమస్య పరిష్కారానికి 100 కే.వి రెండు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయాలని, గ్రామానికి లైన్మెన్, కట్టర్ నియమించాలని వినతి పత్రం లో పేర్కొన్నారు. సర్పంచి వెంట మాజీ ఎంపీపీ విజయ ప్రకాష్ ఉన్నారు.

బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తుల అరెస్ట్

కల్వకుర్తి టౌన్ : గత కొంతకాలంగా కల్వకుర్తి పరిసర ప్రాంతాలలో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు స్థానిక సిఐ ఆంజనేయులు తెలిపారు. బుధవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పట్టణానికి చెందిన నేరటి సతీష్ కుమార్, కొండపల్లి సైదులు అలియాస్ స్వామి అనే వ్యక్తులు గత కొంతకాలంగా కల్వకుర్తి పరిసర ప్రాంతాలలో బైక్ దొంగతనాలు చేస్తూ హైదరాబాదులో విక్రయిస్తూ కాలం గడుపుతున్నారని తెలిపారు. ఈరోజు ఉదయం 9 గంటలకు పట్టణంలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పద స్థితిలో కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా బైకు దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నట్లు ఆయన తెలిపారు. వీరిపై అచ్చంపేట, నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు నమోదు అయినట్లు వివరించారు. వీరి వద్ద నుంచి రెండు ఫ్యాషన్ ప్రో మోటర్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మోటార్ సైకిల్ దొంగిలిస్తున్న దొంగలను పట్టుకున్న ఎస్సైలు రమేష్, రాజుల ను సిఐ అభినందించారు. విలేకరుల సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం పోరాటం

కల్వకుర్తి టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం ఐక్యమత్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ అన్నారు. పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణలో బుధవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు వల్ల ఆర్యవైశ్యులకు కలిగే ప్రయోజనాల గురించి సమావేశంలో చర్చించారు.రాష్ట్ర నాయకులతోపాటు ఎమ్మెల్యేలను మంత్రులను కలిసి వినతి పత్రాలు ఇవ్వాలని అన్నారు. కల్వకుర్తి పట్టణంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, మాజీ అధ్యక్షులు దాచేపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కలిమి చేర్ల రమేష్, శివ జగదీశ్వర్, గంప శ్రీనివాస్, చిగుళ్లపల్లి శ్రీధర్, వాస శేఖర్, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పొంచిఉన్న ప్రమాదం

అచ్చంపేట రూరల్ :అచ్చంపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో హుస్సేన్ బైక్ పాయింట్ మార్గంలో ఉన్న ఈ ఎండిపోయిన చెట్టు ఎప్పుడు ఏ క్షణాన పడిపోతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గం గుండా నిత్యం విద్యార్థులు, ప్రజలు తిరుగుతుంటారని, వెంటనే ఈ వృక్షాన్ని తొలగించి రానున్న ముప్పు నుండి ప్రజలను కాపాడాలని పట్టణ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

పరిశుద్ధ పనులలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

అచ్చంపేట రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న ఏడతెరిపిలేని వర్షాల వల్ల బుధవారం అచ్చంపేట పట్టణంలో పలు ప్రాంతాల్లో పర్యటించిన మున్సి పల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్ అక్కడక్కడ రోడ్ల పైన నిలిచిన నీటి ని తొలగించమని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించి తానే స్వయంగా రోడ్ల పై నిలిచిన నీటిని తొలగించి ఆదర్శంగా నిలిచాడు. అనంతరం పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా చూసుకోవాలి అని మున్సిపల్ కమీషనర్ శ్రీ హరి రాజుకు సూచించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, కౌన్సిలర్ రమేష్ రావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి వెల్దండ సింగిల్ విండో చైర్మన్

వెల్దండ : వెల్దండ మండల సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు కాంగ్రెస్ గూటికి చేరారు. బుధవారం వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకుని కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. టిఆర్ఎస్ పార్టీలో కనీస స్వేచ్ఛ లేకపోవడం వల్లే పార్టీ మారుతున్నట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి గత ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ పార్టీలో చేరిన నాటి నుండి నేటి వరకు పార్టీలో ఎలాంటి స్వేచ్ఛ లేదని, చివరికి సింగిల్ విండో చైర్మన్ గా నాకు కనీస బాధ్యతలను పార్టీని కాదని చేయలేకపోయానని జూపల్లి భాస్కర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీలో ఇన్ని రోజులు ఇమడలేకపోయారని చైర్మన్ భాస్కర్ రావు వాపోయారు. సొంతగూటికి రావడంతో నా కుటుంబంలోకి మళ్లీ నేను చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ , ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ , కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి , మైనార్టీ నాయకులు రషీద్, జోగయ్య, మధు సుదన్ రెడ్డి , తిరుపతి రెడ్డి , హమీద్ పాల్గొన్నారు.

వృద్ధులకు సౌకర్యాలు కల్పించాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : వయోవృద్ధులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. బుధవారం నారాయణపేట లోని బాలసదన్, మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వయోవృద్ధుల గృహాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల సదనంలో ఎంతమంది పిల్లలు ఉన్నారని అడుగగా..ఇందులో 50మంది అనాథ పిల్లలు ఉన్నారని డీడబ్ల్యూఓ కలెక్టర్‌కు వివరించారు. అనాథాశ్రమంలో ఎంతమంది ఉన్నారనగా నలుగురు ఉన్నారని తెలిపారు. ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నారని అడుగగా 6 మంది సిబ్బంది ఉన్నారని వివరించారు. 24 గంటలు సిబ్బంది పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాలసదన్ వృద్ధాశ్రమంలోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం కొత్తగా నిర్మించిన బాలసదనం భవనాన్ని పరిశీలించి అన్ని గదు లు తనిఖీ చేశారు. టాయిలెట్లు, సెప్టిక్ ట్యాంకు మిగిలిన పనులు త్వరగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ వేణుగోపాల్, మున్సిపల్ ఏఈ మహేష్ పాల్గొన్నారు.

భవన నిర్మాణాలు పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్



నారాయణపేట టౌన్: జీపీ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఎంపీడీవోలు ఏఈలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా మంజూరైన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులు ఏ మేరకు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హరితహారం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఖాళీ స్థలం ఉన్న ప్రాంతంలో మొక్కలు నాటి పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఎంపీ డీవోలు, పంచాయతీరాజ్ , ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి : అదనపు కలెక్టర్



ఊట్కూర్ : టార్గెట్ ప్రకారం మొక్కలు నాటి సంరక్షించాలని నారాయ ణపేట జిల్లా అదరపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు . బుధవారం మండలంలోని లక్ష్మీపల్లి, మొగ్దుంపూర్, బిజ్వార్ గ్రామ పంచాయతీల పరిధిలో రెవెన్యూ ప్లాంటేషన్ ఆయన పరిశీలించారు. క్రీడా మైదానాలు,నర్సరీలను పరిశీలించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా అవెన్యూ ప్లాంటేషన్ నిర్వహించి మొక్కలకు రక్షణ ఏర్పాటు చేయాలనిఆదేశించారు.వర్షాకాలం ఉన్నందున రోడ్డుపై ఉన్న గ్యాప్‌లు, ఎక్కడ ఖాళీ స్థలం ఉన్న మొక్కలు నాటాలన్నారు. ఇప్పటికే గుంతలు తీసి ఉంటే వెంటనే మొక్కలు నాటాలన్నారు. మండలానికి ఇచ్చిన టార్గెట్ ప్రకారం మొక్కలు నాటి సంరక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కాళప్ప, ఎం పీఓ వెంకటేశ్వర్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ గోపాల్ పాల్గొన్నారు.

వర్షాలతో అప్రమత్తంగా ఉండండి :ఎమ్మెల్యే

- పడిపోయిన ఇళ్ల పరిశీలన

జోగులాంబగద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలో గతవారం రోజులుగా కురుస్తున్న వర్షంకారణంగా తెలుగుపేటలో మంగళవారం రాత్రి ఇల్లు కూలిపోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అక్కడికి చేరుకొని ఇంటిని పరిశీలించారు. ప్రభుత్వం తరపున వారిని ఆదుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఎమ్మెల్యే కూడా వారికి తమవంతు సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే వెంబడిజెడ్పీటీసీ రాజ శేఖర్ , కౌన్సిలర్లు నాగరాజు, శ్రీను, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, బీఆర్ఎస్ నాయకులు కోటేష్, హనుమంతు ,చందు, కృష్ణ, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

షీ టీమ్ ఇన్‌చార్జ్ ఎస్ఐగా ఇందిర



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా ఎస్పీ ఎస్. వెంకటేశ్వర్లు .. నారాయణపేట జిల్లా షీ టీమ్ ఇన్‌చార్జిగా మహిళా రిజర్వ్ ఇన్స్పెక్టర్‌గా ఇందిరను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం నారా యణ పేట జిల్లా షీ టీం ఇన్చార్జిగా ఎస్సై ఇందిరా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో మహిళల, విద్యార్థినుల రక్షణకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. మహిళలు, విద్యార్థినులు అత్యవసర సమయంలో జిల్లా షీ టీం సెల్ నెంబర్ 8712670398కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇక్కడ విధులు నిర్వహి స్తున్న షీ టీం ఇన్‌చార్జ్ ఎస్సై సుధా మాధురి మహబూబ్ నగర్ జిల్లా టూ టౌన్ ఎస్సైగా బదిలీపై వెళ్లారు.

కాంగ్రెస్‌లో చేరిక..



మల్దకల్/గట్టు : మల్దకల్ మండలంలోని మేకలసోముపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఎంపీటీసీ భర్త వెంకటన్న ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బీ ఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు కాంగ్రెస్ నాయకురాలు, జెడ్పీ చైర్ ప ర్సన్ సరిత తిరుపతయ్య సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే గట్టు మండలంలోని చాగదోన గ్రామానికి చెందిన బీఆర్ ఎస్, బీ జేపీ నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం జెడ్పీ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో ముందుకు సాగు తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, వెంకటన్న, ఆంజనేయులు, పరుశరాముడు, అబ్బాస్,నాగరాజు, సారాయి గోపాల్, బలరాము, ముసిలన్న ఎకరన్న, బలరాము, శంతన్న చిన్నరాము, కృష్ణ, గోపాల్, గోకారన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

నారాయణపేటటౌన్ : గత వారంరోజులుగా ఎడతెరిపీ లేకుండా కురుస్తున్న వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలకు అందుబాటులో ఉంటు సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కూలీపోయే స్థితిలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత నివాసాలకు తరలి వెళ్లాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉండే ఇండ్లలోకి వర్షపునీరు చేరకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామ సమీపంలోని చెరువులు, వాగులకు వెళ్లరాదని, కృష్ణానది పరివాహక గ్రామ ప్రజలు, పిల్లలు, యువకులు నది దగ్గరకు సెల్ఫీలు తీయడానికి ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. విద్యుత్ స్తంభాల వద్దకు, ఇంట్లో ఎలక్ట్రిక్ వస్తువుల నుంచి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలని అన్నారు. వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు ట్రాన్స్ ఫార్మర్లతో, మోటార్లతో జాగ్రత్త వహించాలని తెలిపారు. భారీ వర్షం కారణంగా చాలా రోడ్లు దెబ్బతిన్నాయని, అత్యవసరమైతే తప్పా బయటికి వెళ్లాలని, రోడ్లపై వాహనాలను సురక్షితంగా నడిపి గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. ప్రజలు అత్యవసర సమయంలో నారాయణపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్. 8712670399 లేదా డయల్ 100 నెంబర్‌కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఉద్యానవన పంటల సాగుతో అధిక లాభాలు

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఉద్యానవన పంటలు సాగు చేసి అధిక లాభాలు పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. బుధవారం ఐడీఓసీ సమావేశం హాల్లో ఆయిల్ పామ్ పంటల సాగుపై అధికారులతో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగు ఎంతో లాభ దాయకం అని, రైతులు ప్రత్యామ్నాయ పంట కింద ఆయిల్ పామ్ పంటలు సాగు చేయాలని అన్నారు. వ్యవసాయ క్లస్టర్ పరిధిలో ఉన్న 5 ఎకరాల భూమి ఉన్న రైతులను, చిన్న, సన్న కారు రైతులను లక్ష్యంగా చేసుకుని ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే విస్తృత ప్రయోజనాలను వివరిస్తూ ప్రణాళిక బద్ధంగా లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఉద్యానవన పంటలు, ఆయిల్ పామ్ తో టలు పెంపకానికి రైతులకు అవగాహన కల్పించి పంటలు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పండ్ల తోటలు సాగు చేయడానికి ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం సబ్సిడీ , సన్న చిన్న కారు రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తూ వారికి మొక్కలు, డ్రిప్పు పరికరాలు అందజేస్తున్నట్లు వివరించారు. జిల్లాలోని రైతులను గుర్తించి వారికి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా జాబ్ కార్డు ఉన్నవారికి ఆధార్, బ్యాంక్ అకౌంట్లు అనుసంధానం ఉండేలా చూ డాలని, వారిని పండ్లతోటల పెంపకానికి గుర్తించాలన్నారు. బోరు, బావి ,కెనాల్ నీటి ఆధారం గల భూములు ఉన్న రైతులను గుర్తించి వారికి పండ్లతోటల పెంపకం వల్ల లాభాలు వివరించాలని పేర్కొన్నారు. రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల మొదటి మూడు సంవత్సరాల అంతర్ పంటల సాగుతో ఆదాయం పోందవచ్చని, మూడవ సంవత్సరం నుంచి లక్ష వరకు ఎకరానికి ఆదాయం సమకూరుతుందని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి ఎకరం ఆయిల్ పామ్ సాగులో మొక్కలు నాటేందుకు, డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం అందించే సబ్సిడీ, వీటికి అదనంగా మొదటి నాలుగు సంవత్సరాలు ఆయిల్ పామ్ సాగు చేసే ప్రతి ఎకరానికి అందించే ప్రోత్సాహకంపై రైతులకు వివరించా లని సూచించారు. హార్టికల్చర్, అగ్రికల్చర్ ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు సమిష్టిగా రైతుల ధరణి ద్వారా వారి భూము లను పరిశీలించి వారికి అవగాహన కల్పించాలన్నారు. ఆయిల్ ఫామ్ పంట సాగు జిల్లాకు 1990 ఎకరాలు ఎన్ ఆర్ ఈ జీఎస్ కింద పండ్ల తోటల సాగుకు రైతులను గుర్తిం చాల్సి ఉందని, జిల్లలో 5600 ఆయిల్ ఫాం పంటలసాగుకు లక్ష్యంగా ఉండగా 1470 ఎకరా లలో ఆయిల్ ఫాం పంట లు సాగు చేసినట్లు, మిగతా వా టికీ చేయాల్సి ఉందన్నారు. అలంపూర్ నియోజ కవర్గంలో నల్లరేగడి భూములు ఉన్నందున దానిమ్మ, మునగ, కొబ్బరి లాంటి పంటలు వేసుకునేలారైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు టామ్ టామ్ వేయించి ఉద్యానవన పంటల సాగుకు రైతులు ముందుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. జోగు లాంబ గద్వాల జిల్లాలో పంట మార్పిడితో అధిక ఉత్పత్తులు సాధించే విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు.



హరితహారంపై కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీల రోడ్ల సమీపంలో అవెన్యూ ప్లాంటేషన్ ఖచ్చితంగా చేయా లన్నారు. ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ మొక్కలు నాటేలా చర్యలు తీసుకో వాలన్నారు. ఆర్అండ్‌బీ రోడ్లు, పంచాయతీ, గ్రామీణ రహ దారుల్లో మొక్కలు నాటేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. బృహత్ పల్లె ప్రకృతి వనాలు, ప్రకృతి వనాలలో విరివిగా మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. వర్షా కాలం ఉన్నందున సీజనల్ వ్యాధులను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో కీటక జనిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామాలలో మురికిగుంతలు లేకుండా పూడ్చి ,మురుగును శుభ్రం చేసి మలేరియా, డెంగ్యు, వైరల్ ఫీవర్ వ్యాధులు రాకుండా చర్యలు తీసు కోవాలని సూచించారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి పీహెచ్‌సీకి రెఫెర్ చేసి వైద్యం అంది ంచాలని ఆదేశించారు. వర్షాకాలం ఉన్నందున ప్రజలు కూలి పోవడానికి సిద్ధంగా ఉన్న పురాతన ఇళ్లలో ఉండ కుండా ముందు జాగ్రత్త చర్యగా ఖాళీ చేయించి పునరావాస కేంద్రా లలో ఉంచాలన్నారు. వర్షాకాలంలో రోడ్లపై మురుగు నీరు నిలువ కుండా వెంటనే తొలగించేలా పంచాయతీ కార్యద ర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అద నపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డీఆర్డీఓ ఉమాదేవి, జెడ్పీ సీఈవో ముసాయిదా బేగం ,వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ఉద్యాన వనశాఖ అధికారి అక్బర్, డీపీఓ శ్యాం సుందర్, ఎంపీడీఓలు , వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

వీఆర్ఏల జీవితాల్లో వెలుగులు : ఎమ్మెల్యే



జోగులాంబ గద్వాల : వీఆర్ఏల జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపారని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం వద్ద వీఆర్ఏల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. 24 వేలమంది వీఆర్ఏలకు ప్రమోషన్ కల్పిస్తూ వారికి పురపాలక , గ్రామీణ , పంచాయతీ , నీటి పారుదల శాఖలలో వారి అర్హతలు బట్టి ఉద్యో గాలను కేటాయించడం జరుగుతుందన్నారు.అదే విధంగా వయసు పైబడిన వారి వారసులకు కూడా అవకాశం కల్పించడం జరిగినది. ఉన్నత స్థాయి డిగ్రీ చదువుకున్న వారికి జూనియర్ అసిస్టెంట్ పోస్టులను కేటాయించనున్నట్లు తెలిపారు. ఆదివారం హైదరాబాదులో తెలంగాణ సచివాలయంలో సీఎం కేసీఆర్ సమక్షంలో నిర్వహించిన వీఆర్ఏల సమీక్షలో తను కూడా పాల్గొన్నట్లు వివరించారు.గద్వాల నియోజకవర్గంలో 224 మంది వీఆర్ఏలకు రెగ్యు లరైజ్ చేస్తూ అర్హతలు బట్టి వారికి ప్రభుత్వ రంగా లలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలి పారు. వీ ఆర్ ఏలను ప్రభుత్వ ఉద్యోగుల మార్చిన సీఎం కేసీ ఆర్ గద్వాల నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.అంతకు ముందు కేటీఆర్ జన్మదినం సందర్భంగా వీఆర్ ఏలను ప్రమోషన్ కల్పిస్తూ సీఎం కేసీఆర్ ఉత్తర్వు లను జారీ చేయడంతో సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యేతో కలిసి వీఆర్ఏలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపీపీ విజయ్ , జెడ్పీటీసీ రాజశేఖర్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సతీష్ , బీఆర్ఎస్ నాయకులు సర్వారెడ్డి, నవీన్ రెడ్డి, వీఆర్ఏలా జిల్లా అధ్యక్షులు రాములు, వీ ఆర్ఏల ఆయా మండలాల అధ్యక్షులు, కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

- తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి

జోగులాంబగద్వాల : ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం గద్వాల మండల శాఖ ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేసి సమస్య తీవ్రతను రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నతాధికారులకు తెలియజేయాలని తహసీల్దార్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. సకాలంలో డీఏలు అందించక ఏరియర్స్‌ను కూడా వాయిదాల పద్ధతిలో చెల్లించే విధానానికి స్వస్తి పలకాలన్నారు. గత పీఆర్సీ, ఏరియర్స్ జాప్యం చేయకుండా ఏ నెలకానెల వెంటనే విడుదల చేయాలని కోరారు. రెండో పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి, ముందుగా ఐ.ఆర్ ప్రకటించాలన్నారు. సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని పేర్కొన్నారు. కేజీబీవీ, గురుకుల పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు, మల్లికార్జున్, ప్రవీణ్ , రవి కృష్ణ కృష్ణ కుమార్ సమం సింహారెడ్డి భాను ప్రకాష్ మండల అధ్యక్ష కార్యదర్శులు అనిమోని మహేందర్, మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భజనమండలికి తబలా అందజేత



గట్టు : మండలంలోని చాగదోణ గ్రామానికి చెందిన భజన మండలి సభ్యులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తన సొంత ఖర్చులతో తబలా, హార్మోనియంను అందజేశారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో అందజేశారు.మండలంలోని చాగదోణ గ్రామానికి చెందిన భజన మండలి సభ్యులు గతవారం పర్యటన చాగదోణ గ్రామానికి వెళ్లిన సమయంలో ఆల యంలో భజనచేయడానికి తబలా, హార్మోనియంఇవ్వాలని కోరడంతో అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.భజనమండలి సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపీపీ విజయ్, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

వాల్మీకి ఆలయానికి రూ.50వేల విరాళం

గట్టు : కేటిదొడ్డి మండలం చింతలకుంట గ్రామంలో వాల్మీకి గుడి నిర్మాణానికి సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు యాభై వేల విరాళం చింతలకుంట వాల్మీకి నాయకులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతలకుంట వాల్మీకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలమ్మ దేవరను దర్శించుకున్న గొంగళ్ల రంజిత్ కుమార్

ధరూర్ : మండలంలోని నర్సన్‌దొడ్డి గ్రామంలో బుధవారం పోలమ్మ దేవర ఉత్సవాలకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్, జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు హాజరై దర్శించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా చైర్మన్, జిల్లా కన్వీనర్‌లను నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ అధ్యక్షులు కురువ ఆంజనేయులు, గోపాల్, కుర్వ వెంక టన్న తదితరులు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం కురువ వెంకటన్న నివాసంలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి లవన్న, జిల్లా నాయకులు ఆలూరు వెంకట్రాములు, ధరూరు మండల అధ్యక్షులు నెట్టెంపాడు గోవిందు, మల్దకల్ మండల కార్యదర్శి తిమ్మప్ప ఉపాధ్య క్షులు మునెప్ప,ఆంజనేయులు కార్యదర్శి రాము, నాయకులు ప్రేమ్ రాజ్,భీమన్ గౌడ్, దస్తగిరి గౌడ్,గోపాల్,అడవి ఆంజనేయులు, మల్దకల్ గోవిందు,మీసాల కిష్టన్న,అమరేష్, భూపతి నాయుడు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను పరిష్కరించాలి : డీఎస్పీ

కోస్గి : ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న కేసులను వేగంగా చేదించాలని నారాయణపేట డీఎస్పీ సత్యనారాయణ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం కోస్గి సర్కిల్ ఆఫీస్‌ను ఆకస్మికంగా సందర్శించారు . ఈ సందర్భంగా సర్కిల్ ఆఫీస్ లోని గ్రేవ్ ఫైల్స్ ని తనిఖీ చేశారు. పెండింగ్లో ఉన్న కేసులను న్యాయాధికారులు, డాక్టర్ ల సమన్వయంతో వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. రాబోయే ఎలక్షన్స్ దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచి సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో సెన్సిటివ్ గ్రామాలపై నిఘా ఏర్పాటు చేయాలని, విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాలు, సీసీ కెమెరాలు, మూఢ నమ్మకాలు, బాల్యవివాహాలు మొదలగు సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా వాహనదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సిఐ జనార్ధన్, ఎస్ఐలు శ్రీనివాస్, నరేష్ ,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు పాలకవర్గం ఆమోదం



నారాయణపేటటౌన్ : వ్యవసాయ మార్కెట్ యార్డ్ పరిధిలో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు మార్కెట్ పాలకవర్గం ఏకగ్రీవంగా బుధవారం ఆమోదం తెలిపింది. బుధవారం నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ రెండో సాధారణ సమావేశం చైర్‌పర్సన్ మోసటి జ్యోతి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం ఎజెండాలో ఏటా ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఆదాయ వ్యయాలు, యార్డులో ఉన్న రెండు ఓపెన్ ప్లాట్ ఫారం లకు కవర్ షెడ్లతో పాటు యార్డు మొత్తం కవర్ షెడ్ నిర్మాణం, మార్కెట్ యార్డులో వి ద్యుత్ స్తంభాల ఏర్పాటు, యార్డుల్లో శిథిలావస్థలో ఉన్న తాగునీటి ట్యాంక్ స్థాన ంలో కొత్త ట్యాంక్ నిర్మాణం, ధన్వాడ, దామరగిద్ద మండలాల్లోని నాబార్డ్ గోదాంల వద్ద రోడ్డు పనులు పూర్తి చేసే ప్రతిపాదనలకు కమిటీ సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోసటి జ్యోతి రాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి సహకారంతో యార్డులో అన్ని వసతి, సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే సల హాలు, సూచనలు తీసుకుని నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను ఉమ్మడి జిల్లాలోనే అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. జిల్లాలోని ఇతర వ్యవసాయ మార్కెట్ యార్డుల కంటే ఎక్కువ ఆదాయాన్ని సమకూర్చేందుకు పాలక వర్గ సభ్యులు, అధికారులతో కలిసి కృషి చేస్తామన్నారు. వర్షాలకు యార్డులో రైతుల ధాన్యం తడవ కుండా యార్డు ప్రధాన రహదారి నుంచి కార్యాలయం వరకు పూర్తి స్థాయిలో కవర్ షెడ్‌ను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మార్కెట్ ఆదాయం పెంచడానికి, యార్డులో రైతులకు అన్ని వసతుల కల్పనకు స్థానిక ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సలహాలు పాటించి ముం దుకు వెళ్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ, మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీకాంత్, పాలకవర్గ సభ్యులు కాకర్ల నారాయణమ్మ మల్లేష్ , కొండారెడ్డి, మధుసూదన్, బాల్ రెడ్డి, మాణిక్యప్ప, హనుమంత్ రెడ్డి, చాంద్ పాషా, అవుటి జగదీశ్, హనుమాన్ ధారక్, యార్డ్ కార్యదర్శి భారతి, సూపర్ వైజర్లు లక్ష్మణ్ లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై కుర్మయ్య

నర్వ : గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నర్వ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నర్వ ఎస్సై కుర్మయ్య సూచించారు. ఎడతెరిపీ లేకుండా వర్షాలు కురుస్తుండడంతో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు కుంటల్లోకి నీరు వచ్చిచేరుతుంది కాబట్టి వాగులు, చెరువుల దగ్గరకు వెళ్లకుండా ఉండాలన్నారు. ముఖ్యంగా పిల్లలు, యువకులు, పెద్దలు ఎవరూ కూడా వాగుల దగ్గర, చెరువుల దగ్గరకు చేపల వేటకు వెళ్లకూడదన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు చెరువుల వద్ద, వాగుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. మట్టి ఇండ్లలో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. కరెంటు స్తంభాల దగ్గరకు ఎవరూ వెళ్లకూడదని, రోడ్ల పైన చెట్లు పడితే పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలని కోరారు.

మండల అధ్యక్షుడికి పరామర్శ

గట్టు : బీఆర్ఎస్ మైనారిటీ మండల అధ్యక్షుడిని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు బుధవారం పరామర్శించారు. మండలంలోని మాచర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల మైనా రిటీ అధ్యక్షులు ఎండీ అలీకి ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగింది. చికి త్స నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. అనంతరం అక్కడి నుంచి మెరుగైన చికిత్సల నిమిత్తం ఎమ్మెల్యే బండ కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.. హైదరాబాద్ గచ్చి బౌలి కన్‌టెన్టల్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ఆయన్ని పరామర్శించారు. అనంతరం ఆరోగ్యపై అడిగి తెలుసుకొని ఆసుపత్రి డాక్టర్స్‌తో మా ట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే వరకు కృషి చేయాలి

- వాల్మీకి సంఘం నాయకులు



గట్టు :వాల్మీకులను ఎస్టీ జాబితా చేర్చే వరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వాల్మీకి సంఘం నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఇందువాసి గ్రామంలో సభ ఏర్పాటు చేసుకొని వాల్మీకి గ్రామపెద్దల కమిటీ , యూత్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా గద్వాల్ తాలూకా అధ్యక్షులు వైడింగ్ రాములు, వాల్మీకి సంఘం జిల్లా నాయకులు మండ్ల మధుసూదన్ ,బాబు, గట్టు మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు హాజరై మాట్లాడారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వాల్మీకి గ్రామ అధ్యక్షుడిగా పెద్ద సరసప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో [illegible] సంఘం నాయకులు [illegible] గద్వాల్ వీరుబా[illegible] అధ్యక్షులు నాగశంకర్, వాల్మీకి సంఘం నాయకు[illegible] ఇందువాసి మేకల తిమ్మప్ప, గట్టు మండలం అధ్యక్షుడు ఎస్.రాము నాయుడు, గద్వాల్ మండల వాల్మీకి సంఘం అధ్యక్షులు వేణు, వాల్మీకి సంఘం నాయకులు [illegible] డల వాల్మీకి నాయకులు షణ్ము నాయుడు, గట్టు మండల వాల్మీకి సంఘం నాయకులు రాజగోపాల్, వాల్మీకి సంఘం నాయకులు భోగకు వీరన్న పాల్గొన్నారు.

ఉచితంగా కందులు పంపిణీ

నవ తెలంగాణ-[illegible]

కళకళ్లాడుతున్న గోదావరి బేసిన్ జలాశయాలు

- శ్రీరామసాగర్, నిజాంసాగర్‌కు పెరిగిన ప్రవాహం
- రైతన్నలకు వరంగా వర్షాలు
- ముమ్మరంగా వ్యవసాయ పనులు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి- హైదరాబాద్

రాష్ట్రంలో తాజాగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి బేసిన్ ప్రాజెక్టు పరిధిలోని జలాశయాలు కళకళ్లాడుతున్నాయి. నిండు కుండలా కనిపిస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో, రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రాజెక్టుల్లోకి వరద నీరు ఎక్కువగా చేరుతున్నది. పరీవాహక ప్రాంతాల్లోని ప్రాజెక్టులకూ వరద ప్రవాహాలు పెరిగాయి. శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు 1,21,008 ఇన్ ఫ్లో ఉండగా, 882 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 90.31 టీఎంసీలకు గాను,63.47 టీఎంసీలు నీళ్ల నిల్వఉన్నాయి. ఇప్పటికే నిండిన నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టుకు 48,475 క్యూసెక్కులు, కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 22.440 క్యూసెక్కుల వరద వస్తున్నది. సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టుకు ప్రస్తుతం 5.99 క్యూసెక్కుల వరద వస్తుండగా, 385 క్యూసెక్కుల నీరు దిగువకు వెళుతున్నది. జలాశయం పూర్తి స్థాయి సామర్థ్యం 29.91 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 21.48 టీఎంసీలకు చేరుకుంది. మేడిగడ్డ వద్ద లక్ష్మీ బ్యారేజీకి 5,49,210 క్యూసెక్కుల వరద వస్తుండగా, 5.49 లక్షల క్యూసెక్కుల నీటిని 75 గేట్ల ద్వారా కిందకు వదులుతున్నారు. అదేవిధంగా మిడ్ మానేరు రిజర్వాయర్ లో 27.50 టీఎంసీల నీటీ సామర్థ్యం ఉండగా ప్రస్తుతం 15.72 టీఎంసీల నీరు నిల్వ ఉంది. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు రైతన్నలకు వరంగా మారాయి. వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తున్నది. ఈమేరకు బుధవారం సమాచార, పౌరసంబంధాల శాఖ ఒక ప్రకటన జారీచేసింది.

దోస్త్ మూడోవిడత సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు 28

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) మూడో విడతలో సీట్లు పొందిన విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ చేసే గడువును ఈనెల 28 వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, విద్యాశాఖ కార్యదర్శి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ వాకాటి కరుణ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వర్షాల నేపథ్యంలో బుధ, గురువారం రెండురోజులపాటు అన్ని విద్యాసంస్థలకూ ప్రభుత్వం సెలవులు ప్రకటించిందని పేర్కొన్నారు. దీంతో మొదటి, రెండు, మూడో విడతలో సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేసిన వారు కాలేజీల్లో రిపోర్టు చేసే గడువు కూడా ఈనెల 28 వరకు పొడిగించామని తెలిపారు. అదేరోజు నుంచి డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మొదటి సెమిస్టర్ తరగతులు ప్రారంభమవుతాయని వివరించారు.

రైతులకు లాభాలను పెంచుకోవడంలో సహాయపడుతున్న గోద్రెజ్ ఆగ్రోవెట్ పీవైఎన్‌ఏ

నవతెలంగాణ-మహబూబ్ నగర్ : అగ్రో లిమిటెడ్, క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ కంపెనీ పీవైఎస్‌ఏ బ్రాండ్ ఉత్పత్తులు పత్తి రైతులకు ఎకరాకు అయ్యే సాగు ఖర్చును గణనీయంగా తగ్గించడంలో సహాయపడతాయని పేర్కొంది. ఈసందర్భంగా జీఏవీఎల్, క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్, సీఈఓ రాజవేలు ఎన్ కె మాట్లాడుతూ... జీఏవీఎల్ వద్ద తాము పర్యావరణ అనుకూల పత్తి ఉత్పత్తి పద్ధతులను ప్రోత్సహిస్తూ వ్యవసాయ ఉత్పాదకత, లాభదాయకతను మెరుగు పరచడానికి కట్టుబడి ఉన్నామన్నారు. తమ పీవైఎస్‌ఏ బ్రాండ్ ఉత్పత్తులు పత్తి రైతులకు గణనీయంగా ఖర్చును తగ్గిస్తున్నాయన్నారు. తద్వారా వారి ఆర్థిక విజయానికి సహకరించడం తాము గౌరవంగా భావిస్తున్నామన్నారు. భారతీయ రైతుల జీవనోపాధిని పెంచడమే తమ అంతిమ లక్ష్యం కాబట్టి, పీవైఎస్‌ఏ ఉత్పత్తి పోర్ట్ఫోలియో కింద కొత్త సాంకేతికతలను పరిచయం చేయడానికి, కొత్త మిశ్రమాలు, సూత్రీకరణలను ఆవిష్కరించడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. పీవైఎస్‌ఏ బ్రాండ్ విజయానికి 15 సహ-బ్రాండెడ్ కంపెనీలు, బహుళజాతి సంస్థలు, భారతీయ కంపెనీలతో కూడిన వ్యూహాత్మక భాగస్వామ్యం కారణమని చెప్పవచ్చన్నారు. పీవైఎస్‌ఏ బ్రాండింగ్ నాణ్యత నియంత్రణను నిర్ధారిస్తుందన్నారు. గోద్రెజ్, దాని సహ-మార్కెటర్ల మధ్య సహకారాన్ని మరింత పటిష్టం చేస్తూ రైతుల మధ్య నమ్మకాన్ని కలిగిస్తుందని ఆయన చెప్పారు.

వెట్టిచాకిరి

సర్కార్ ఆర్డర్ లేకుండానే పనులు

- వేతనం ఊసేలేదు
- పట్టించుకోని రెవెన్యూశాఖ
- మంత్రులు, కలెక్టర్లను కలిసినా ఫలితం శూన్యం
- ఇదీ కంప్యూటర్ ఆపరేటర్ల దుస్థితి
- మా కుటుంబాలు రోడ్డున పడ్డాయి :బాధితులు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ శాఖల్లో పర్మినెంట్ ఉద్యోగిగానో..కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానంలోనో ఇచ్చిన ఉత్తర్వుల మేరకు పనిచేయాల్సి ఉంటుంది. కానీ రెవెన్యూశాఖలో మాత్రం పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. ఆ శాఖలో ఏలాంటి ఆర్డర్ లేకుండానే కంప్యూటర్ ఆపరేటర్లతో పనులు చేయిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2011లో భూ రికార్డులను ఆన్‌లైన్ చేశారు. అప్పటి నుంచి ఈ ఆపరేటర్లు పనిచేస్తున్నారు. రెవెన్యూశాఖ చేస్తున్న అన్ని పనులూ వీరి ద్వారానే కొనసాగున్నాయి. కానీ వీరికి వేతనం లేదు. ఉద్యోగ భద్రత లేదు. ఫలితంగా ఆయా ఉద్యోగుల కుటుంబాలు రోడ్డునపడ్డాయి. తమను ఆదుకోవాలని కోరుతూ మొరపెట్టుకోని మంత్రిలేడు...కలవని కలెక్టర్ లేరు. అయినా ఎక్కడేసిన గొంగళి అక్కడే చందంగా మారింది. అయితే బుధవారం సచివాలయానికి వచ్చిన వారు తమ గోడును వెళ్లబోశారు. తమను కనీసం అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగానైనా గుర్తించాలని వేడుకుంటున్నారు.

2011 నుంచి...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మ్యాన్యువల్‌గా భూ రికార్డులను ఆన్‌లైన్ చేశారు. అప్పటి నుంచి కంప్యూటర్ ఆపరేటర్లు పనిచేస్తున్నారు. రాష్ట్రంలో 33జిల్లాలకు కలెక్టరేట్‌లు ఉన్నాయి. ఒక్కో కలెక్టరేట్‌కు ఐదుగురి చొప్పున 33జిల్లాలకు 165 మందిని ఆ కలెక్టర్లకు కేటాయించారు. 74 ఆర్‌డీఓ కార్యాలయాలకు ఒక్కో ఆర్‌డీఏకు ఇద్దరి చొప్పున 148 మందిని కేటాయించారు. 594 మండలాలకు ఒక్కొక్కరి చొప్పున 594 మందిని కేటాయించారు. వీరిలో 393 మందిని టీఎస్‌పీఎస్‌సీ ద్వారా రెగ్యులర్ టైపిస్టులుగా ప్రభుత్వం నియమించింది. 2006లో జీఓనెం.2618, 2011లో జీఓనెం.909 ద్వారా 302 మందిని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా నియమించింది. మిగిలిన 212 మంది కంప్యూటర్ ఆపరేటర్లకు మాత్రం ఏలాంటి ఆర్డర్‌లేదు. కానీ రెవెన్యూ శాఖ వారితో రెగ్యులర్‌గా పనులు చేయిచుకుంటోంది. అయితే వీరిని అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులుగా నియమించుకోవడానికి అనుమతి కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సీసీఎల్‌ఏ కమిషనర్ 2016లో లేఖ రాశారు. అప్పటి నుంచి ఈ ఫైల్‌లో ఏలాంటి కదలికలేదు.

పనులన్నీ వీళ్లకే

రెవెన్యూశాఖలో ఏ పని అయినా వీళ్లే చేయాలి. లేకపోతే అంతేసంగతులు. 12ఏండ్లుగా చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కంప్యూటర్ ఆపరేటర్ల శ్రమ ఎంతో ఉంది. వెబ్ ల్యాండ్, క్రాప్ బుకింగ్, జేఎల్ఆర్ఎంఎస్ పహణీలు, మీ-సేవా సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ప్రజావాణి, రేషన్‌కార్డుల జారీ, ఎన్నికల విధులు, సమగ్ర కుటుంబ సర్వే నివేదికలు, ధరణి, విపత్తుకు సంబంధించిన నివేదికలు, కోవిడ్-19లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ రిపోర్టులు, సాదాబైనమా నివేదికలు, ఇంటింటి సర్వేలు, కార్యాలయ ఉత్తర ప్రత్యుత్తరాలు, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ అంశాల వంటి వంటి పనులు రెగ్యులర్‌గా చేస్తున్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసినా ఫలితంలేకుండాపోయింది.

గుర్తింపు కరువు

'పర్మినెంట్ చేయాలని అడగడంలేదు. వేతనాలు పెంచాలని కోరడంలేదు. ఉద్యోగ భద్రత కల్పించాలి. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగానైనా నియమించాలి' అంటూ కంప్యూటర్ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆపరేటర్లకు ఏలాంటి వేతనం లేదు. మీ-సేవా కేంద్రాలకిచ్చే బడ్జెట్ ద్వారా వేతనాలు చెల్లిస్తున్నారు. దీంతో రూ.10వేలు దాటడంలేదు. ఒక్కోసారి రూ.5వేలు కూడా రావడంలేదని కొంత మంది ఆపరేటర్లు కంటతడి పెట్టారు. నాలుగేండ్లుగా వేతనం కరువైంది. కనీసం గుర్తింపులేదని వాపోయారు.

మంత్రులను కలిసినా..

తమ సమస్యలను పరిష్కరించాలని, రోడ్డున పడ్డ తమ కుటుంబాలను ఆదుకోవాలని ఆపరేటర్లు గతంలో మంత్రులను కలిసి విన్నవించారు.వారు సీసీఎల్ఏనూ కలిశారు. అన్ని జిల్లాలకు సంబంధించిన కలెక్టర్లను కలిశారు. ఎక్కడికెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు. కలెక్టర్లను కలిస్తే బడ్జెట్ లేదని సమాధానమిస్తున్నారు. విసిగివేసారిన వారు బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయానికి వచ్చారు. సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్‌మిట్టల్‌ను కలవడానికి వెళ్లారు. ఆయన బయటికెళ్తూ 'వీఆర్ఏ సమస్య పరిష్కారమయ్యాక చూద్దాంలే' అనుకుంటూ వెళ్లిపోవడం గమనార్హం.

చదువులకు పేదలు దూరం

నూతన విద్యా విధానంపై విద్యావేత్తల ఆందోళన

- వర్సిటీలు ప్రజా ఉద్యమాలతో మమేకం కావాలని పిలుపు



న్యూఢిల్లీ : నూతన విద్యా విధానం (ఎన్ఈపీ), యూనివర్సిటీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (సీయూఈటీ) కారణంగా అనేక మంది విద్యార్థులు విద్యకు దూరమవుతారని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పేదలు, బలహీన వర్గాల వారికి విద్య అందని ద్రాక్ష అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 'సంక్షోభంలో ఉన్నత విద్య' అనే అంశంపై జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో కేంద్ర విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయుల సంఘాల సమాఖ్య (ఫెడ్‌క్యూటా) ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు వందలాది మంది విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా యూజీసీ మాజీ చైర్మెన్ సుఖ్‌దేవ్ థోరట్ ప్రసంగిస్తూ పేద విద్యార్థులు, విద్యార్థినులు, దళితులు, ఆదివాసీలు అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు దూరమై పోతారని చెప్పారు.

ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ మాజీ డీన్ అనితా రాంపాల్ సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ కేంద్రంలోని పెద్దల అధికార దర్పం కారణంగా ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు తమ స్వతంత్రతను కోల్పోతాయని అన్నారు. విద్యార్థుల అవసరాలు కేంద్ర పాలకులకు అర్థం కావని చెప్పారు. మధ్య తరగతి వారిని ఎలా బుట్టలో వేసుకోవాలో నూతన విద్యా విధానానికి తెలుసునని వ్యాఖ్యానించారు. సెకండరీ స్థాయిలో ప్రస్తుతం ఐదు కోర్సులు మాత్రమే ఉన్నాయని, నూతన విద్యా ప్రణాళికలో 16 కోర్సులను చేర్చారని అంటూ పలు రాష్ట్రాలలో జరిగిన బోర్డు పరీక్షలలో యాభై శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాలేకపోయారని తెలిపారు.

విద్యార్థుల సమ్మెను పరిష్కరించాలంటూ అధికారులకు లేఖ రాసిన పాపానికి సస్పెన్షన్‌కు గురైన దక్షిణాసియా యూనివర్సిటీ ప్రొఫెసర్ రవి కుమార్ ప్రసంగిస్తూ విశ్వవిద్యాలయాలు బలహీనంగా మారాయని చెప్పారు. సమాజం కులం, మతం ప్రాతిపదికన వ్యవహరిస్తే విశ్వవిద్యాలయాలు కూడా అదే దారిలో నడుస్తాయని అన్నారు. ఫీజుల పెంపుదలను వ్యతిరేకిస్తూ విద్యార్థులు ఆందోళనకు దిగడంతో జేఎన్‌యూపై దాడులు పెరిగాయని గుర్తు చేశారు. 'జామియా ఉపాధ్యాయ సంఘాన్ని సస్పెండ్ చేశారు. మమ్మల్ని కూడా సస్పెండ్ చేశారు. అయినప్పటికీ రెక్టార్లుగా పనిచేస్తున్న మా సహచరులు మౌనం వీడలేదు. విశ్వవిద్యాలయాలు తమ ప్రజాస్వామిక స్వభావాన్ని తిరిగి పొందాలంటే మేము ప్రజా ఉద్యమాలతో మమేకం కావాల్సిన అవసరం ఉంది' అని అన్నారు. మణిపూర్ హింసను, దళితులపై జరుగుతున్న దాడులను యూనివర్సిటీలు ఖండించాలని, ఇందుకోసం అందరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయాలు ప్రజలతో కలిసిపోవాలని అంటూ మెక్సికో ఆందోళనను ప్రస్తావించారు.

ఉమ్మడి ప్రవేశ పరీక్ష పాఠశాల విద్యకు హాని కలిగిస్తుందని, విద్యార్థులు తరగతులకు హాజరు కాకుండా ప్రవేశ పరీక్ష కోచింగ్‌పై దృష్టి సారిస్తారని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రవేశ పరీక్షలో ఎక్కువగా సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగా ప్రశ్నలు అడుగుతారని, ఇది రాష్ట్ర బోర్డుల విద్యార్థులను నిరుత్సాహపరుస్తుందని ఢిల్లీ యూనివర్సిటీ హిందీ ప్రొఫెసర్ అపూర్వానంద్ చెప్పారు. యూజీసీకి పూర్తి స్వతంత్రత లేదని ఆయన అన్నారు.

పనులు పరిగెత్తించండి

- అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై సీఎస్ శాంతి కుమారి సమీక్ష



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. బుధవారంనాడామె డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బీ వెంకటేశం, కార్మిక శాఖ కమీషనర్ అహ్మద్ నదీమ్, పశు సంవర్థక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధర్ సిన్హా, పశుసంవర్థక శాఖ సంచాలకులు రామ్ చందర్, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ ,పౌర సరఫరాల శాఖ శాఖ కమీషనర్ అనీల్ కుమార్, రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జీఏడీ కార్యదర్శి శేషాద్రి తదితరులతో వారి శాఖల్లోని పనుల పురోగతిని సమీక్షించారు.

వర్షాలపై...

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, ఎస్పీలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ అంజనీ కుమార్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, రజత్ కుమార్, సునీల్ శర్మ, విపత్తుల నిర్వహణ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న బస్సులో రూ.28 లక్షలు అపహరణ

- సినీ పక్కీలో దోపిడీ
- వరుసగా ఒకే చోట మూడోసారి చోరీ

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

ఆగి ఉన్న ప్రయివేటు బస్సులో నుంచి రూ.28లక్షలు చోరీకి గురయ్యాయి. ఈ ఘటన బుధవారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం గోపులాయిపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి 65పై ఉన్న పూ.ఇత హోటల్ వద్ద జరిగింది. ఆ ప్రాంతంలో ఆగి ఉన్న బస్సుల్లో చోరీ జరగడం ఇది మూడోసారి. స్థానిక ఎస్ఐ సైదాబాబు, ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం..రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం మైలావర్ధపల్లిలోని కృష్ణాపురం కాలనీలో నివాసముంటున్న పాండా సుశాంత్‌కుమార్ త్రిశక్తి ప్లాస్టిక్ ట్రేడింగ్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఒడిశా రాష్ట్రంలో తనకు వ్యాపారంలో రావాల్సిన డబ్బుల కోసం వెళ్లారు. రూ.28లక్షలు తీసుకొని, ఒక బ్యాగులో రూ.24లక్షలు, మరొక బ్యాగులో రూ.4 లక్షలతోపాటు బట్టలు పెట్టుకొని హైదరాబాద్‌కు బయల్దేరాడు. ఈ క్రమంలో ఒడిశాలోని బరంపూర్‌లో ఆరెంజ్ ట్రావెల్స్ బస్సులో మంగళవారం రాత్రి ఎక్కాడు. ఆ బస్సును నార్కట్‌పల్లి శివారులోని జాతీయ రహదారి 65పై పూజిత హోటల్ వద్ద టీ, టిఫిన్ కోసం డ్రైవర్ ఆపారు. బ్యాగులను బస్సులోనే ఉంచి టీ కోసం అందరితోపాటు సుశాంత్ కూడా హోటల్‌కు వెళ్లాడు. అతడు తిరిగి వచ్చి చూడగా బ్యాగులు కనిపించలేవు. గుర్తు తెలియని వ్యక్తులు బ్యాగులు ఉన్న డబ్బును తీసుకుని పరారయ్యారు. బాధితుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.సినీపక్కీలో పక్కా ప్లాన్ ప్రకారం దోపిడీ జరిగింది. హోటల్ వద్ద అప్పటికే కాచుకూర్చుంటున్న దుండగులు.. ఆగి ఉన్న బస్సుల నుంచి ప్రయాణికులు దిగి హోటల్లోకి వెళ్లగానే చోరీకి పాల్పడుతున్నారు. ప్రయాణికులు దిగే వరకు వేచి ఉండి వెంటనే బస్సులోకి వెళ్లి బ్యాగులను వెతకడం.. డబ్బులు ఉన్న బ్యాగులను తీసుకొని వెంటనే వేరే వాహనంలో పరారవుతున్నారు. జాతీయ రహదారి వెంట ఇప్పటికి ఇలాంటి ఘటనలు మూడు జరిగాయి. ఆరెంజ్ ట్రావెల్స్ బస్సులో జరిగిన రూ.28 లక్షల దోపిడీ ముందస్తు ప్లాన్ ప్రకారమే జరిగినట్టు పోలీసులు ఒక నిర్ధారణకు వచ్చారు. స్థానిక పోలీసులతోపాటు జిల్లా యంత్రాంగం అప్రమత్తమై నిందితుల కోసం గాలింపు మొదలు పెట్టారు. అంతరాష్ట్ర దొంగలు ఈ చోరీలకు పాల్పడుతున్నట్టు అనుమానం వ్యక్తమవుతోంది.

ఒకే చోట మూడోసారి..

హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై పూజిత హోటల్ వద్ద మూడు సంవత్సరాల్లో మూడోసారి చోరీ జరిగింది. గతంలో రెండుసార్లు 20 లక్షల రూపాయలు, 20 తులాల బంగారం ఆగి ఉన్న బస్సు నుంచి అపహరణకు గురయ్యాయి. అదే తరహాలో బుధవారం రూ.28 లక్షల చోరీ జరిగింది.

సరికొత్త సంగీత ప్రయోగం

నవతెలంగాణ : వయాకామ్ 18 సహకారంతో బాలీవుడ్ మెలోడీని హిప్ - హాప్ గల్లితో సమ్మిళితం చేస్తూ పూర్తి సరికొత్త జోనర్ కు శ్రీకారం చుడుతూ చేపట్టిన మొట్టమొదటి సంగీత ప్రయోగం రాయల్ స్టాగ్ బూమ్బక్స్. పెహ్లే జైసీ బాత్ నహీ పాటను వయాకామ్ 18 భాగస్వామ్యంతో రాయల్ స్టాగ్ బూమ్బాక్స్ విడుదల చేస్తుంది. ఈ సందర్భంగా ర్యాపర్ డినో జేమ్స్ మాట్లాడుతూ... రాయల్ స్టాగ్ బూమ్బక్స్ వారు రూపొందించిన ఈ వినూత్న సంగీత ప్రయోగంలో తాను భాగం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సంగీతంపై తనకున్న విభిన్నమైన ఆలోచనకు ఈ సరికొత్త పాట ప్రతిబింబంగా నిలుస్తుందన్నారు.

టాలెంట్ హంట్ పరీక్ష ANTHE 2023 ను ప్రారంభించిన ఆకాష్ బైజూస్..

నవతెలంగాణ-హైదరాబాద్ :టెస్ట్ ప్రిపరేటరీ సర్వీసెస్‌లో జాతీయ అగ్రగామిగా ఉన్న ఆకాష్ బైజూస్ ఈరోజు తమ అత్యంత ఆదరణ పొందిన మరియు విస్తృతంగా కోరుకునే ANTHE (ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్) 2023 యొక్క 14వ ఎడిషన్‌ను ఆవిష్కరించింది. ఈ ప్రతిష్టాత్మక వార్షిక స్కాలర్‌షిప్ పరీక్ష IX-XII తరగతి విద్యార్థులు 100% వరకు స్కాలర్‌షిప్‌లు మరియు విశేషమైన నగదు అవార్డులతో తమ సామర్థ్యాన్ని వెలికితీయడానికి అవకాశాన్ని అందిస్తుంది. మెడిసిన్ లేదా ఇంజినీరింగ్‌లో ఆశాజనకమైన భవిష్యత్తు గురించి కలలు కనేలా యువ మనస్సులను శక్తివంతం చేస్తూ, ANTHE 2023 విజయానికి అసాధారణమైన గేట్‌వే గా నిలుస్తుందనే హామీ ఇస్తుంది.ANTHE స్కాలర్‌షిప్ గ్రహీతలు ఆకాష్‌లో నమోదు చేసుకోవచ్చు NEET, JEE, రాష్ట్ర CETలు, స్కూల్/బోర్డ్ పరీక్షలు మరియు NTSE మరియు ఒలింపియాడ్‌ల వంటి పోటీ స్కాలర్‌షిప్‌లతో సహా వివిధ పరీక్షలకు సిద్ధం కావడానికి నిపుణుల మార్గదర్శకత్వం మరియు మెంటార్ షిప్ పొందవచ్చు.

ఎవరి బలం ఎంత?

- ప్రభుత్వానికి అనుకూలం 356
- వ్యతిరేకం 153 • తటస్థం 28

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో గెలుపు పాలకపక్షానిదే అనే విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం లోక్‌సభలో బలాబలాలను బట్టి ప్రభుత్వానికి మద్దతుగా 356 మంది, వ్యతిరేకంగా153 మంది ఉండగా 28 మంది తటస్థంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయా పార్టీల బలాబలాలను పరిశీలిస్తే...

మోడీకి బాసటగా...

నరేంద్ర మోడీ ప్రభుత్వానికి లోక్‌సభలో 356 మంది సభ్యుల (స్పీకర్‌తో కలిపి) మద్దతు ఉంది. బీజేపీకి సొంతంగా 301 మంది సభ్యులు ఉన్నారు. భాగస్వామ్య పక్షాలైన శివసేన (షిండే)కు 13, రాష్ట్రీయ లోక్ జన్‌శక్తి పార్టీ (ఆర్ఎల్‌జేపీ)కి 5, అప్నాదళ్ సోనీలాల్ (ఏడీఎస్)కి ఇద్దరు సభ్యులు ఉండగా లోక్‌జనశక్తి పార్టీ (రామ్‌విలాస్), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (అజిత్ పవార్), అల్ జార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్ (ఏజేఎస్‌యూ), నేషనలిస్ట్ డెమోక్రటిక్ ప్రొగ్రెసివ్ పార్టీ (ఎన్‌డీపీపీ), నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పీఎఫ్), నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ), సిక్కిం క్రాంతికారి మోర్చా (ఎస్‌కేఎం), మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్) పార్టీలకు ఒక్కో సభ్యుడు ఉన్నారు. స్వతంత్ర సభ్యులు సుమలత, నవనీత్ కౌర్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారు. ఎన్డీఏలో భాగస్వాములుగా లేనప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లోని అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ పార్టీలు అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగానే ఉన్నాయి. వైసీపీకి 22 మంది, టీడీపీకి ముగ్గురు ఎంపీలు ఉన్నారు.

విపక్ష కూటమిలో...

కొత్తగా 26 పార్టీలతో ఏర్పడిన ప్రతిపక్ష కూటమి 'ఇండియా'కు 142 మంది సభ్యుల బలం ఉంది. కాంగ్రెస్‌కు 50 మంది ఎంపీలు ఉన్నారు. డీఎంకేకు 24, టీఎంసీకి 23, జేడీయూకి 16, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే)కు 6, ఎన్సీపీ (శరద్ పవార్)కి 4, సీపీఐ (ఎం)కు 3, ఎస్పీకి 3, ఐయూఎంఎల్‌కి 3, జేకేఎన్‌సీకి 3, సీపీఐకి ఇద్దరు సభ్యులు ఉండగా ఆప్, జేఎంఎం, ఆర్ఎస్పీ, వీసీకే, కేరళ కాంగ్రెస్ (మణి) పార్టీలకు ఒక్కో ఎంపీ ఉన్నారు. అయితే కూటమిలో లేని బీఆర్ఎస్ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చింది. ఆ పార్టీకి తొమ్మిది మంది ఎంపీలు ఉన్నారు. అలాగే ఎంఐఎంకు ఇద్దరు ఎంపీలు ఉన్నారు.

తటస్థంగా 28 మంది...

తీర్మానంపై తటస్థంగా ఉన్న పార్టీలకు 28 మంది ఎంపీలు ఉన్నారు. బీజేడీలో 12 మంది, బీఎస్పీలో 9, శిరోమణి అకాలీ దళ్ (సాద్)లో ఇద్దరు సభ్యులు ఉండగా జేడీఎస్, రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ (ఆర్ఎల్పీ), ఆల్ ఇండియా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎఐయూడీఎఫ్), శిరోమణి అకాలీదళ్ (అమృత్‌సర్) పార్టీలకు చెందిన ఒక్కో సభ్యుడు, స్వతంత్ర అభ్యర్థి హీరా శరణ్య తటస్థంగా ఉన్నారు.

ఐదు స్థానాలు ఖాళీ

లోక్‌సభలో ఐదు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అందులో ఇటీవల అనర్హత వేటు పడిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్థానం కూడా ఒకటి. ఘాజీపూర్, చంద్రాపూర్, పూణే, అంబాలా, వయనాడ్ స్థానాలు ఖాళీగా ఉన్నాయి.

బిజినెస్

బజాజ్ ఆటోలో ఎల్ఐసీ వాటాల విక్రయం

ఓపెన్ మార్కెట్‌లో 2% ఈక్విటీల అమ్మకం



ముంబయి : దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) ఓపెన్ మార్కెట్‌లో బజాజ్ ఆటోలో రెండు శాతం వాటాలను విక్రయించింది. బజాజ్ ఆటో లిమిటెడ్‌లోని తమ 147,12,999 షేర్ల నుంచి 89,77,945 ఈక్విటీ షేర్లకు తగ్గించుకున్నట్టు తెలిపింది. దీంతో పెయిడ్ అప్ కాపిటల్‌లోని వాటాలు 5.2 శాతం నుంచి 3.17 శాతానికి తగ్గాయని ఎల్ఐసీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ షేర్ ఒక్కంటిని సగటున రూ.4,772.18కు విక్రయించింది. 2022 నవంబర్ 16 నుంచి 2023 జులై 25 మధ్య కాలంలో ఓపెన్ మార్కెట్‌లో షేర్లను అమ్మేసింది. దీంతో 5.2 శాతం నుంచి 3.17 శాతానికి తగ్గడంతో దాదాపు 2.07 శాతం వాటాలను విక్రయించినట్లయ్యింది. బజాజ్ ఆటో ద్విచక్ర, త్రిచక్ర వాహనాల తయారీలో ఉంది. దాదాపుగా 79 దేశాలకు ఎగుమతులు చేస్తోంది. ఇంతక్రితం మేలో హెచ్‌పీసీఎల్‌లో ఎల్ఐసీ తన వాటాలను 4.901 శాతం నుంచి 5,013 శాతానికి పెంచుకుంది. గడిచిన జూన్ మాసంలో ఎల్ఐసీ నూతన ప్రీమియం వ్యాపారం వసూళ్లు 21 శాతం పెరిగి రూ.24,970.82 కోట్లుగా నమోదయ్యింది. ఇదే సమయంలో ప్రయివేటు బీమా కంపెనీల వ్యాపారం 13 శాతం పెరిగి రూ.11,990.94 కోట్లుగా చోటు చేసుకుంది. బుధవారం బీఎస్ఈలో ఎల్ఐసీ షేర్ విలువ 0.84 శాతం పెరిగి రూ.628.50 వద్ద ముగిసింది.

స్విగ్గీ, హెచ్‌డీఎఫ్‌సీ నుంచి కోబ్రాండెడ్ క్రెడిట్ కార్డ్



న్యూఢిల్లీ : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీలు సంయుక్తంగా నూతన కో- బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్‌ను ఆవిష్కరించాయి. మాస్టర్ కార్డ్ పేమెంట్ నెట్‌వర్క్‌పై పని చేసే ఈ కార్డ్‌పై స్విగ్గీ ఫుడ్, గ్రాసరీ డెలివరీలపై 10 శాతం క్యాష్‌బ్యాక్ అందిస్తున్నట్లు తెలిపాయి. ఇతర రివార్డ్‌లు, ప్రయోజనాలు కల్పించనున్నట్లు పేర్కొన్నాయి. రవాణ అగ్రిగేటర్లు, ఇ-కామర్స్ వేదికలపై 5 శాతం క్యాష్ బ్యాక్ ఇస్తోన్నట్లు తెలిపాయి. ఇతర కొనుగోళ్లపై 1 శాతం క్యాష్‌బ్యాక్ కల్పిస్తోన్నాయి. ఆ మొత్తాలు స్విగ్గీ మనీలో జమ అవుతాయి.

సామ్‌సంగ్ ఐదో తరం ఫోల్డబుల్ ఫోన్ల విడుదల

సియోల్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ తన ఐదో తరం గెలాక్సీ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్లు జడ్‌ఫ్లిప్ 5 పేరుతో విడుదల చేసింది. ఇవి సొగసైన, కాంపాక్ట్ డిజైన్‌లు, లెక్కలేనన్ని కస్టమైజేషన్ ఎంపికలు, శక్తివంతమైన పనితీరుతో ప్రతి వినియోగదారునికి ప్రత్యేక అనుభవాలను అందిస్తాయని ఆ సంస్థ పేర్కొంది. సృజనాత్మక కోణాల నుంచి ఫోటోలను తీసేందుకు ఫ్లెక్స్ కామ్ వంటి అసాధారణ కెమెరా సామర్థ్యాలను కూడా అన్‌లాక్ చేస్తాయని పేర్కొంది. డ్యామేజ్ ప్రొటెక్షన్ కోసం గొరిల్లా గ్లాస్ విక్టస్ 2తో మరింత మన్నికగా ఉండేలా పలు జాగ్రత్తలు తీసుకుని తయారు చేసినట్లు పేర్కొంది.

ఎంఎస్ఎంఇలకు అన్‌సెక్యూర్డ్ రుణాలు

గోద్రెజ్ క్యాపిటల్ వెల్లడి

Godrej | CAPITAL

హైదరాబాద్ : గోద్రెజ్ గ్రూప్ ఆర్థిక సేవల విభాగం అయిన గోద్రెజ్ క్యాపిటల్ కొత్తగా ఎంఎస్ఎంఈల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన అన్‌సెక్యూర్డ్ (తనఖా రహిత) బిజినెస్ లోన్‌లను అందించనున్నట్లు ప్రకటించింది. ఈ రంగంలోని వ్యాపారాలు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తిస్తూ, గోద్రెజ్ క్యాపిటల్ వినూత్నమైన, సౌకర్యవంతమైన రీపేమెంట్ అవకాశాలతో వారి అవసరాలను తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. పూర్తి డిజిటలైజ్డ్ ప్రాసెస్, వేగవంతంగా మంజూరు చేయటం, రుణాలను అందించటం, 60 నెలల వరకు చెల్లించే అవకాశం, సకాలంలో తిరిగి చెల్లింపులపై పరిశ్రమలో మొట్ట మొదటి రివార్డ్ ప్రోగ్రామ్‌తో సహా అనేక ఇతర ప్రయోజనాలను కూడా అందిస్తున్నట్లు పేర్కొంది. తొలుత 31 నగరాల్లో ఈ సేవలు అందించనున్నామని.. అందులో విజయవాడ, రంగారెడ్డి, విశాఖపట్నం, హైదరాబాద్ ప్రాంతాలు ఉన్నాయని తెలిపింది.

శ్రీరామ్ ప్రోటీన్స్‌కు భారీ ఎగుమతి ఆర్డర్

SHREE RAM proteins ltd

హైదరాబాద్ : కాటన్ సీడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలోని శ్రీరామ్ ప్రోటీన్స్ లిమిటెడ్‌కు 63,277 మెట్రిక్ టన్నుల పత్తికి ఎగుమతి ఆర్డర్ దక్కినట్టు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ ఆర్డర్ నుండి కంపెనీకి రూ.50 నుండి 60 కోట్ల ఆదాయం రానుందని తెలిపింది. చైనాలోని షాంఘైకి 63277.20 మెట్రిక్ టన్నుల 100 శాతం కాటన్ నూలు ఎన్ఈసీసీహెచ్ 32ను ఎగుమతి చేయడానికి ఆర్డర్‌ను పొందినట్లు ప్రకటించింది. దీని ఫలితంగా వార్షిక లాభాల్లో 6 శాతం పెరుగొచ్చని అంచనా వేసింది.

డాక్టర్ రెడ్డీస్ లాభాల్లో 18% వృద్ధి

హైదరాబాద్ : ప్రముఖ ఔషధ ఉత్పత్తుల కంపెనీ డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీస్ 18 శాతం వృద్ధితో రూ.1,402.5 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,187.6 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.1,221 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ1లో 149 శాతం పెరిగి రూ.1,763.3 కోట్ల రెవెన్యూ నమోదయ్యింది.

వెల్‌స్పన్ కొత్త 'లోగో' ఆవిష్కరణ

న్యూఢిల్లీ : మౌలికవసతులు, వస్త్రాలు, పైపులు తదితర రంగాల్లో ఉన్న వెల్‌స్పన్ కంపెనీ నూతన బ్రాండింగ్‌లో భాగంగా లోగోను మార్చుకున్నట్టు ప్రకటించింది. ఈ నూతన బ్రాండ్ గుర్తింపు అనేది తదుపరి స్థాయి అవకాశాలు,విలువ,అనుభవాలను అందించడానికి దోహదం చేయనుందని పేర్కొంది.'ది ఎక్స్‌పోనెంట్' అని నామకరణం చేయబడిన కొత్త చిహ్నం చరిత్ర, భవిష్యత్తు రెండింటినీ సూచించడానికి ఆధునికీకరించిన వర్డ్‌మార్క్ చివరిలో పైకి ఎత్తినట్టుగా రూపొందించబడిందని తెలిపింది.

కార్ రుణాలపై బీఓబీ స్థిర వడ్డీ రేటు

హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) కార్లపై ఇచ్చే రుణాలపై స్థిర వడ్డీ రేటును ప్రవేశపెట్టినట్లు ప్రకటించింది. రుణగ్రహీతలకు కార్ లోన్‌లపై స్థిరమైన లేదా ఫ్లోటింగ్ వడ్డీ రేటు మధ్య ఎంపిక చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోన్నట్లు పేర్కొంది.